# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 29-10-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 65 పేజీలు:6 వెల: రూ.1/-


## మహిళల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి : వాకిటి సునితాలక్ష్మారెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 28: మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కమిషన్ సభ్యులు వెంటనే చర్యలు తీసుకోవాలని మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునితాలక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని మహిళా కమిషన్ కార్యాలయంలో జరిగిన సర్వ సభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాల వారీగా తరచూ సమావేశాలు నిర్వహించి మహిళా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు వీలుగా అధికారులను సమన్వయపరచాలని సూచించారు. మహిళా కమిషన్ లో నమోదు అయ్యే కేసులను సమీక్షించారు. కమిషన్ సిఫార్సు పై అయా ప్రభుత్వ శాఖలు తక్షణమే స్పందించి, ఎలాంటి చర్యలు తీసుకున్నారో మహిళా కమిషన్ కి వివరణ ఇవ్వాలని అన్నారు. ఆస్తుల వివాదాలు, కోర్టు కేసుల పట్ల మహిళలు సంబంధిత శాఖలను ఆశ్రయించాలని అవి కమిషన్ పరిధిలోకి రావని చైర్ పర్సన్ వెల్లడించారు. అత్యాచారానికి గురైన మహిళా బాధితులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న పరిహారం తక్షణమే విడుదలయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. బాధితులు సోషల్ మీడియా ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఈ సమావేశంలో సభ్యులు షహీన్ అఫ్రోజ్, కొమ్ము ఉమాదేవి యాదవ్, గద్దల పద్మ, సుధాం లక్ష్మి, కటారి రేవతి రావు, కమిషన్ కార్యదర్శి కృష్ణ కుమారి పాల్గొన్నారు.

## వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి: మంత్రి శ్రీనివాస్ గౌడ్



చౌటుప్పల్, అక్టోబర్ 28: ఆరుగురు ఎమ్మెల్యేలు ఉన్న పార్టీకి రాజీనామా చేసి ముగ్గురు ఎమ్మెల్యేలున్న పార్టీలో చేరిన రాజగోపాల్ రెడ్డి ఏం అభివృద్ధి చేస్తాడని మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. కోమటిరెడ్డి అసలు ఎందుకు రాజీనామా చేశాడో.. ఓటు వేసే ముందు ఒక్కసారి ప్రజలు ఆలోచించాలన్నారు. మునుగోడు ఉపఎన్నికల్లో భాగంగా చౌటుప్పల్ మండలంలోని కాట్రేవు, ఆరేగూడెం గ్రామాల్లో మంత్రి మల్లారెడ్డి, టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితో కలిసి మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నాలుగేండ్ల కష్టాన్ని తీర్చుకునే అవకాశం మునుగోడు ప్రజలకు వచ్చిందని, దానిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ ప్రజల మధ్యే ఉన్న కూసుకుంట్లను భారీ మెజార్టీతో గెలిపించాలన్ని కోరారు.

పక్కనే ఉన్న కర్ణాటకలో ఉన్న బీజేపీ అధికారంలో ఉన్నదని, అక్కడ రూ.2016 పింఛన్లు లేవని, గౌరెల కాపరులకు సాయం లేదని, కల్లు గీత కార్మికులను అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.

దుబ్బాక, హుజూరాబాద్ ఉపఎన్నికల తర్వాత ఆ నియోజక వర్గాలకు కేంద్ర ప్రభుత్వం కనీసం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని చెప్పారు. నియోజకవర్గంలో సబ్బండ వర్గాలు కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాయని చెప్పారు. దేశంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న తెలంగాణకు ప్రజలంతా అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని శ్రీనివాస్ గౌడ్ చెప్పారు.

ఉప ఎన్నికల్లో గెలవబోయే ప్రభాకర్ రెడ్డితో కలిసి ఆరేగూడెం గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తామని మంత్రి మల్లారెడ్డి అన్నారు. రాజగోపాల్ రెడ్డి గెలిచిన తర్వాత నియోజకవర్గం మొఖం చూడలేదని విమర్శించారు. ఎప్పుడూ జనం మధ్యే ఉన్న ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

నిత్యం ప్రజల మధ్యే ఉండి నియోజకవర్గ అభివృద్ధి కోసం కష్టపడుతున్న తనను మరోసారి గెలిపించాలని పార్టీ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలానికి సాగునీటిని తీసుకువచ్చానని, దండు మల్కాపురంలో కాంగ్రెస్ సర్కారు తీసుకువచ్చిన డంపింగ్ యార్డును తొలగించి.. వెయ్యి ఎకరాల్లో గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేయించామని తెలిపారు. ప్రజల మధ్య ఉండే తనకు ఓటేస్తారో.. నియజవర్గానికి దూరంగా ఉండి ఎమ్మెల్యే పదవిని బీజేపీకి అమ్ముకున్న రాజ గోపాల్ రెడ్డికి ఓటు వేస్తారో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు.

## ఎన్నికలు ఏవైనా టీఆర్ఎస్ పక్షానే మైనార్టీలు

హైదరాబాద్, అక్టోబర్ 28: తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు ఏవైనా మైనార్టీలంతా టీఆర్ఎస్ పక్షాన ఉంటారని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ మసియుల్లాఖాన్ తెలిపారు. శుక్రవారం మునుగోడు నియోజకవర్గం బంగారిగడ్డలో ఉప ఎన్నికల్లో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ఏర్పడ్డ తరువాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తుందని అన్నారు.

పేదల కోసం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు నేటివరకు దేశంలో ఎక్కడా లేవని అన్నారు. ముఖ్యంగా మైనార్టీ వర్గాలకు తెలంగాణలో ఆదరణ లభిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఏ ఎన్నికలు వచ్చినా టీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని ధీమాను వ్యక్తం చేశారు. మునుగోడులో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని అన్నారు. ఈ ప్రచారంలో టీఆర్ఎస్ మైనార్టీ రాష్ట్ర నాయకుడు ఎంకె బద్రుద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

## యూపీలో దారుణం-మహిళా రోగి జుట్టుపట్టుకుని బెడ్‌పై తోసిన నర్సు

లక్నో, అక్టోబర్ 28: బీజేపీ అధికారంలో ఉన్న ఉత్తరప్రదేశ్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం జరిగింది. నర్సు ఒక మహిళా రోగి జుట్టుపట్టుకుని బెడ్‌పైకి తోసింది. సీతాపూర్ జిల్లా ఆసుపత్రిలో ఈ సంఘటన జరిగింది. ఈ నెల 18న ఒక మహిళా రోగిని వార్డులో అడ్మిట్ చేశారు. ఆమె కుటుంబ సభ్యులు లేని సమయంలో ఆ మహిళ పట్ల నర్సులు దురుసుగా ప్రవర్తించారు. ఆమె జుట్టు పట్టుకుని బెడ్‌పైకి తోశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కాగా, మహిళా రోగి పట్ల నర్సు ప్రవర్తించిన తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. అయితే చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్కే సింగ్, ఈ చర్యను సమర్థించారు. అర్థరాత్రి వేళ ఆ మహిళా రోగి వింతగా ప్రవర్తించిందని తెలిపారు. దీంతో ఆమెను నియంత్రించేందుకు నర్సులు అలా చేయాల్సి వచ్చిందన్నారు. ఆమెకు ఇంజక్షన్ ఇచ్చిన తర్వాత సాధారణ పరిస్థితికి వచ్చిందని చెప్పారు. అనంతరం ఆ మహిళను డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించారు.

## నవంబర్ 2 నుండి సంగారెడ్డిలోని బి.సి. స్టడీ సర్కిల్ నందు ఉచితంగా కోచింగ్

మెదక్, అక్టోబర్ 28: నేటి నిజం ప్రతినిధి):ఎస్.ఐ, మరియు కానిస్టేబుల్ ప్రిలిమ్స్ నందు అర్హత పొంది మెయిన్స్ కు, ఫిజికల్ టెస్ట్ కు ఎంపిక కాబడిన బి.సి. అభ్యర్థులకు నవంబర్ 2 నుండి సంగారెడ్డి లోని బి.సి. స్టడీ సర్కిల్ నందు ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్నామని జిల్లా బి.సి. అభివృద్ధి అధికారి కేశూరం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలో ఎస్.ఐ., కానిస్టేబుల్ ఉద్యోగాలకు అర్హత సాధించిన బి.సి. అభ్యర్థులు ఉచిత శిక్షణ నిమిత్తం సంగారెడ్డిలోని తెలంగాణ బి.సి. స్టడీ సర్కిల్ నందు అధికారులను సంప్రదించవలసినదిగా ఆయన సూచించారు.

## పోక్సో కేసునిందితులకు శిక్షపడేలా చూడాలి:డీజీపీ

ఖమ్మం, అక్టోబర్ 28: (నేటినిజం ప్రతినిధి): పోక్సో కేసుల్లో నిందితులను చట్టం ముందు నిలబెట్టి శిక్ష పడేలా చేయడంతో పోలీస్ అధికారులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని రాష్ట్ర డీజీపీ యం. మహేందర్ రెడ్డి అన్నారు.

శుక్రవారం హైదరాబాదు డీజీపీ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో డీజీపీ మాట్లాడుతూ.. పోలీస్ అధికారుల మార్గనిర్దేశంతో నేర పరిశోధన, కేసుల దర్యాప్తు, నిందుతుల అరెస్ట్, చార్జ్ షీట్ సమయలలో ఖచ్చితమైన నాణ్యత ప్రమాణాలు పాటించడం, బాధితు లుకు భరోసా కల్పించడం ద్వారానే క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్, పోక్సో, ఎస్సీ ఎస్టీ కేసులలో పురోగతి సాధించారని అన్నారు. కేసులపై పోలీస్ అధికారులు తరచూ రివ్యూ చేస్తూ.. కోర్టు మాని టరింగ్ సిస్టమ్ ద్వారా పబ్లిక్ ప్రాసి క్యూటర్స్ తో సమన్వయం చేసుకుం టూ.. సాక్ష్యాలను సకాలంలో న్యాయ స్థానంలో ప్రవేశపెట్టి నిందితు లకు శిక్ష పడేలా క్షేత్రస్థాయిలో దృష్టి సారించాలని సూచించారు. కన్విక్షన్ లో కీలకంగా వ్యవహ రించిన అధికారులను ఈ సందర్భంగా అభినందించారు.

ఏకీకృత సేవలు, పారదర్శ కతను విన్తరింపజేయడం లక్ష్యంగా అమలవుతున్న ఫంక్షనల్ వర్టికల్స్ అమలు తీరును ఈ సందర్భంగా సమీక్షించారు. జిల్లాలో ఎప్పటికప్పుడు కోర్టు మానిటరింగ్ సిస్టం ద్వారా అధికారులను అప్రమత్తం చేస్తూ..కేసు విచారణలో తీసుకోవలసిన చర్యలపై మార్గనిర్దేశం చేస్తున్నట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ వివరించారు.

## SNDP తో ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం: మంత్రి తలసాని



హైదరాబాద్, అక్టోబర్ 28:నగరంలో వరద ముంపు సమస్యకు స్ట్రాటెజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్లాన్ (ఎస్ఎన్‌డీపీ)తో శాశ్వత పరిష్కారం లభిస్తున్నదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఎస్ఎన్‌డీపీ కింద రూ.10 కోట్ల వ్యయంతో పికెట్ నాలాపై నిర్మించిన వంతెనను ఈ ఉదయం మంత్రి తలసాని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సాయన్న, మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి తలసాని మట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా అభివృద్ధికి నోచుకోని నాలాలతో ప్రజలు అనేక అవస్థలు పడ్డారని చెప్పారు.

మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో ఎస్ఎన్‌డీపీ కింద నాలాల నమగ్ర అభివృద్ధి జరుగుతున్నదని తెలిపారు. పికెట్ నాలాపై బ్రిడ్జి నిర్మాణంతో 40 కాలనీల ప్రజలకు వరద ముంపు సమస్య నుంచి శాశ్వత విముక్తి లభించిందన్నారు. బేగంపేట నాలా అభివృద్ధి పనులు కూడా రూ.46 కోట్ల వ్యయంతో వేగంగా జరుగుతున్నాయని చెప్పారు.

## నలుగురికి అన్నం పెట్టె రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది



మెదక్, అక్టోబర్ 28: నేటినిజం ప్రతినిధి):నలుగురికి అన్నం పెట్టె రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నమ్మి రైతు సంక్షేమానికి పెద్ద పీట వేసి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని మెదక్ శాసనసభ్యురాలు పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హవేళీ ఘనపూర్ మండలం బూరుగుపల్లి లో పి.ఏ.సి.ఎస్. ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో వ్యవసాయం దండుగ అనే వారని, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు, రైతు బంధు, ఎరువులు, విత్తనాలు సకాలంలో ఇస్తు సాగు నీరు అందిస్తుండడం వల్ల పుష్కలంగా పంట దిగుబడి వస్తున్నదని అన్నారు. గత యాసంగిలో కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకి ఇబ్బందులు గురిచేసిన రాష్ట్ర ప్రభుత్వం కొని గోదాములలో భద్రపరచిందని అన్నారు. రైతుల కళ్ళల్లో సంతోషం, వారి ముఖంలో చిరునవ్వు చూడాలని, రైతులకు పిల్లనిస్తామనే స్థాయిలో ఎదగాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వారి సంక్షేమానికి అవిరళ కృషి చేస్తున్నారని అన్నారు. జిల్లాలో మిషన్ కాకతీయ చెరువులు బాగు చేసుకున్నాం, చెక్ డ్యామ్ లు నిర్మించుకున్నాం. ఘనపూర్ ఆనకట్ట ఎత్తు పెంచుకుంటున్నాం.

కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా చెరువులు నింపుకుంటున్నాం. వర్షాలు కూడా సమృద్ధిగా పడడం వల్ల భూగర్భ జల మట్టం కూడా పెరిగిందని పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. ఈ ఖరీఫ్ లో మెదక్ నియోజక వర్గంలో రెండు లక్షల 14 వేల మెట్రిక్ టన్నుల పంట దిగుబడి వచ్చిందని అన్నారు. కాగా జిల్లాలో ఈ వానాకాలం లో రైతుల అవసరాలు, విత్తన అవసరాల నిమిత్తం పోను 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్ కు వచ్చే అవకాశమున్నదని, అందుకనుగుణంగా జిల్లా యంత్రాంగం పి.ఏ.సి.ఎస్., ఐ.కె.పి, మార్కెటింగ్, రైతు ఉత్పత్తి సంఘాల ఆధ్వర్యంలో 386 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఎక్కడ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. ధాన్యం సేకరణకు కోటి 50 లక్షల గోనె సంచులు అవసరం కాగా రాష్ట్ర ప్రభుత్వానికి ముందే ఇండెంట్ సమర్పించామని ఈ సారి గోనె సంచుల కొరత ఉండదని అన్నారు. ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయనున్నాం కాబట్టి రైతులు దళారీల చేతిలో మోసపోకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించాలని సూచించారు. 17 శాతం తేమ మించకుండా నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తేవాలని, సంయమనం పాటించాలని, సకాలంలో డబ్బులు వేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గోపాల్, వ్యవసాయాధికారులు, తహశీల్దార్, మండల అభివృద్ధి అధికారి, ఏంపిపి శేరి నారాయణ రెడ్డి, జెడ్పీ.టి.సి. సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.-

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



ఖమ్మం, అక్టోబర్ 28: (నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండల కేంద్రంలో ఖమ్మం జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ ఆత్మ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, ఎంపీపీ గోసు మధు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పరికపల్లి శ్రీను, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుమ్మ రోశయ్య, దొడ్డపునేని రామారావు, పోట్లపల్లి శేషగిరిరావు, రాయల వుల్లయ్య, ఏలూరి శ్రీనివాసరావు, చింతనిప్పు రాంబాబు, సూడా డైరెక్టర్ బండారు కృష్ణ, వైరా మార్కెట్ కమిటీ డైరెక్టర్ దరవత్ బాబులాల్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు అద్దంకి చిరంజీవి, యువజన విభాగం మండల అధ్యక్షులు వడిత్య రంగా, ఎంపీటీసీ గుండ్ల కోటేశ్వరరావు, నాయకులు కొనకంచి మోషే, సురభి వెంకటప్పయ్య, కావూరి శ్రీను, కనగంటి రావు, లకావత్ దేవేందర్, గండమాల ఆశీర్వాదం, బోడ వెంకన్న, సైదులు, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని, విద్యార్థులకు దుస్తులు కొట్టేందుకు టెండర్లు

మెదక్, అక్టోబర్ 28: నేటినిజం ప్రతినిధి):జిల్లాలో వెనుకబడిన తరగతుల ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న వసతి గృహాలలో ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు దుస్తులు కొట్టేందుకు టెండర్లు ఆహ్వానిస్తున్నామని జిల్లా బి.సి. అభివృద్ధి అధికారి కేశూరం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 19 వసతి గృహాలలో 1138 మంది బాలురు, 250 మంది బాలికలున్నారని, వారికి ఈ విద్యా సంవత్సరం దుస్తులు కుట్టవలసి ఉందని ఆయన తెలిపారు. నాణ్యాత ప్రమాణాలకనుగుణంగా దుస్తులను కొట్టేందుకు అర్హత ఉండి , ఆసక్తి గల సంస్థలు నవంబర్ 30 లోగా టెండర్లు సమర్పించాలని, వివరాలకు కార్యాలయ పనివేళలో తనను సంప్రదించవలసినదిగా కేశూరం సూచించారు.

చరిత్రలో నేటినిజం




## యువత స్వయం కృషితో ఎదగాలి-జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ న్యాల కొండ అరుణ రాఘవరెడ్డి



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 28: (నేటినిజం ప్రతినిధి): యువత స్వయంకృషితో ఎదగాలని.. కష్టపడి పనిచేసేవారికి సమాజంలో గుర్తింపు ఉంటుందనిజిల్లాప్రజా పరిషత్ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి అన్నారువేములవాడ పట్టణం సాయినగర్ లో నూతన హంగులతో పట్టణ ప్రాంతీయ వాసులకు అనుగుణంగా వారి అభిరుచికి తగ్గినట్టుగా అన్ని రకాల రంగులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ .బి కి చెన్స్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ రామతీర్థ పు మాధవి రాజుతో కలిసి జెడ్పీ చైర్మన్ న్యాల కొండ అరుణ రాఘవరెడ్డి ప్రారంభించారు.

భోజన ప్రియుల డిమాండ్ కు తగినట్లుగా వారికి అన్ని రకాల కంటినెంటల్ రుచులను ఆస్వాదించెలా తమ రెస్టారెంట్లో నాణ్యతతో కూడిన వంటకాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని, .వెజిటేరియన్ నాన్ వెజిటేరియన్ ఐటెమ్స్ తమ ఫ్యామిలీ రెస్టారెంట్ లో అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు హుస్సేన్ తెలిపారు సరికొత్త రుచులతో వేములవాడ వాసులకు డోర్ డెలివరీ కూడా అందుబాటులో వుంటుందిని న్నారు. అనంతరం జెడ్పీ చైర్మన్ , అరుణ రాఘవ రెడ్డి,కూర ఎంపీపీ బండ మల్లేష్ యాదవ్ , మున్సిపల్ చైర్మెన్ మాధవి రాజు , కౌన్సిలర్ యాచమనే ని శ్రీనివాసరావు, బిజెపి నాయకులు ముప్పై డి శ్రీనివాస్ , రామతీర్థపు హరీష్ , మధు , నిర్వాహకులు హుస్సేన్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మహమ్మద్ , ముస్లిం పట్టణ కమిటీ అధ్యక్షుడు అక్రమ్ , సీనియర్ జర్నలిస్టు,కరాటే కోచ్ అబ్దుల్ మన్నాన్ జర్నలిస్టులు తాహెర్ పాషా , తదితరులు పాల్గొన్నారు .




# ఇంటర్నెట్ వరమా, శాపమా ?

## (29 అక్టోబర్ "అంతర్జాతీయ అంతర్జాల దినం" సందర్భంగా)

మానవ పరిణామ క్రమంలో నాటి పాతరాతి యుగం నుంచి నేటి నవ్య నానో-డిజిటల్ యుగం వరకు జరిగిన శాస్త్రసాంకేతిక విప్లవంతో మానవాళి జీవనశైలిలో సమూల మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రపంచమే కుగ్రామమై పోయింది. ఈ-మెయిల్, యూట్యూబ్, వాట్స్ యాప్, ఫేస్‌బుక్, గూగుల్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, మెసెంజర్ లాంటి సామాజిక మాధ్యమాలు మన నిత్యజీవితంలో భాగం అయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా కంప్యూటర్ల వ్యవస్థను రిమోట్ కంట్రోల్ ద్వారా అనుసంధానం చేస్తూ సమాచారాన్ని ఒకరి నుండి మరొకరికి చేర్చడాన్ని అంతర్జాలంగా చెప్పుకుంటున్నాం. ఇంటర్నెట్ లేదా ఇంటర్‌కనెక్టెడ్ నెట్‌వర్క్ వాడకుండా గంట గడవడం అసాధ్యంగా తోస్తున్నది. అరచేతిలో వైకుంఠం చూపే స్మార్ట్ ఫోన్ మానవ శరీరంలో ఒక శాశ్విత అంగమై కూర్చుంది.

### వరల్డ్ వైడ్ వెబ్ ఆవిష్కరణ:

నేటి 'వరల్డ్ వైడ్ వెబ్ (డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ)'ను 1989లో 'టిమ్ బెర్నర్స్ - లీ'లు కనుగొన్నారు. వరల్డ్ వైడ్ వెబ్, అంతర్జాల (ఇంటర్నెట్) ప్రక్రియల ఆవిష్కరణలతో గత 30 సంవత్సరాలుగా గ్రామీణం నుండి మహానగరాల వరకు, పల్లె గల్లీ నిరక్షరాస్యుడి నుంచి పట్టణ పట్టభద్ర డిజిటల్ నైపుణ్య మేధావి వరకు సాంకేతిక విప్లవ ఫలాలు అందడం అమిత ఆనందాన్ని కలిగిస్తున్నది. 29 అక్టోబర్ 1969 రోజున ప్రప్రథమంగా కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో 'చార్లీ క్లైన్, లియొనార్డ్ క్లీన్‌రాఖ్'ల చొరవతో తొలి ప్రయత్నంగా 'యల్' అండ్ 'ఓ' అనే 'లాగిన్' పదాన్ని ఎలక్ట్రానిక్ ఇంటర్నెట్ మెసేజ్ ద్వారా విజయవంతంగా పంపించడం జరిగింది.

### ఇంటర్నేషనల్ ఇంటర్నెట్ డే:

అంతర్జాల అద్భుత ఆవిష్కరణతో ప్రపంచవ్యాప్తంగా పలు ఆధునిక డిజిటల్ రంగ అనువర్తనాలు వ్యక్తి జీవితంలో పెను మార్పులకు దారి తీస్తున్నాయి. అంతర్జాల డిజిటల్ విప్లవ ప్రాధాన్యతను గమనించిన సాంకేతిక సమాజం 2005 నుండి ప్రతియేటా 29 అక్టోబర్ రోజున "అంతర్జాతీయ అంతర్జాల దినం (ఇంటర్నేషనల్ ఇంటర్నెట్ డే)" పాటించడం జరుగుతున్నది. ప్రారంభంలో ఇంటర్నెట్‌ను 'ఆర్పనెట్'గా పిలిచేవారు. ప్రస్తుత రూపం 'ఇంటర్నెట్'గా పిలువబడుతూ అసాధారణ విస్తరణతో 'ఇన్ఫర్‌మేషన్ సూపర్‌హైవే' స్థాయి రావడానికి అనేక మంది శాస్త్రజ్ఞులు, ప్రోగ్రామర్లు, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ల కృషి దాగి ఉందని గమనించాలి. ఇంటర్నెట్‌లో 'సర్ఫింగ్' అనే పదాన్ని 1992లో 'జీన్ ఆర్మర్ పోల్లీ (నెట్ మమ్ అని కూడా పిలుస్తారు)' ప్రవేశపట్టడం జరిగింది. గూగుల్ సహాయంతో ఒక ప్రశ్నకు కంప్యూటర్ 0.2 సెకన్‌లలో సమాధానం ఇస్తున్నది.

### సామాజిక మాధ్యమ విప్లవం:

ఇంటర్నెట్ సహాయంతో ఫేస్‌బుక్ అనబడే సామాజిక మాధ్యమాన్ని 2004లో 'మార్క్ జుకెర్‌బర్గ్' కనిపెట్టడం జరిగింది. 1971లో 'రే టాంలిన్సన్' ప్రప్రథమ ఈ-మెయిల్ పంపడంతో ఆరంభమై, నేడు 3.6 బిలియన్ల ఈ-మెయిల్ అకౌంట్లతో రోజుకు 294 బిలియన్ల ఇంటర్నెట్ ఈ-మెయిల్స్ ప్రపంచవ్యాప్తంగా పంపించే స్థాయికి చేరింది. 1990లో మైక్రోసాఫ్ట్ విండోస్, 1994లో యాహూ, 1995లో ఇంటర్నెట్ ఎక్సప్లోరర్, 1998లో గూగుల్, 2006లో ట్విట్టర్‌లు లాంటి అనేక యాప్‌లు వాడుకలోకి వచ్చాయి. 23 ఏప్రిల్ 2005న తొలి 'యూ ట్యూబ్' వీడియోను సాంకేతిక నిపుణుడు 'సాన్ డీగో జూ' అప్‌లోడ్ చేశారు.

### కింగ్ ఆఫ్ ఆల్ ఇంటర్నెట్స్ - గూగుల్:

ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ వాడడానికి 50 మిలియన్ హార్స్ పవర్ విద్యుత్తు అవసరం అవుతున్నది. ప్రస్తుతం గూగుల్‌ను 'కింగ్ ఆఫ్ ఆల్ ఇంటర్నెట్స్'గా పిలుస్తున్నారు. గూగుల్ పదానికి విస్తరణగా 'గ్లోబల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఓరియంటెడ్ గ్రూప్ లాంగ్వేజ్ ఆఫ్ ఎర్త్'ను వాడుతున్నారు. స్మార్ట్ ఫోన్లు, ట్యాబులు, కంప్యూటర్లు, లాప్‌లాప్‌లు, కెమెరాలు, టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలు వైఫై సహాయంతో ఇంటర్నెట్ సౌకర్యాలను పొందడం వరంగా మారింది. నేడు విశ్వవ్యాప్తంగా ఒక బిలియన్ వెబ్‌సైట్లు వాడుకలో ఉన్నాయి. అంతర్జాల ఆధార కంపెనీలు మైక్రోసాఫ్ట్ 75 బిలియన్లు, ఆపిల్ 45 బిలియన్లు, ఫేస్‌బుక్ 44 బిలియన్లు, గూగుల్ 35 బిలియన్ల అమెరికన్ డాలర్ల బడా వ్యాపారం చేస్తున్నాయి.

### అంతర్జాల అనువర్తనాలు:

అంతర్జాలంతో ఎలక్ట్రానిక్ మెయిల్స్, పరిశోధనలు, డౌన్‌లోడ్ ఫైల్స్, ఆన్‌లైన్ చర్చలు, గేమ్స్, ఈ-విద్య, స్నేహం, ప్రింట్ మీడియా, సామాజిక మాధ్యమాలు, విజ్ఞాన వినిమయం, చలన చిత్రాలు, ఫైల్ ట్రాన్స్ఫర్, వర్చువల్ సమావేశాలు, ఈ-లైబ్రరీ, కృత్రిమ మేధ, ఆర్థిక, బ్యాంకింగ్ కార్యకలాపాలు మొదలగు అనేక రంగాలలో విస్తృత ఉపయోగాలు ఉన్నాయి.

### ఇంటర్నెట్ చీకటి కోణం:

మానవాళికి అంతర్జాలం గొప్ప వరంగా మారినప్పటికీ, మరో కోణంలో శాపంగా పరిణమించడం విచారకరం. పిల్లలకు కరోనా విధించిన ఆన్‌లైన్ ఈ-తరగతులతో ఉపయోగపడుతున్న స్మార్ట్ ఫోన్‌లు మరో వైపు అశ్లీల అభ్యంతరకర అంతర్జాల మాధ్యమాలు అరచేతిలో అందుబాటులోకి రావడం వారి భవిష్యత్తుకే ప్రమాదకరంగా మారుతోంది. స్మార్ట్ ఫోన్ వినియోగం దుర్వ్యసనంగా మారింది. నీలికాంతితో కంటి చూపు దెబ్బతినడం, సమయం వ్యర్థం చేయడం, నేర ప్రవృత్తికి బీజాలు పడడం, ఓపిక నశించడం, అనారోగ్య సమస్యలు, ఏకాగ్రత లోపించడం, సమాజానికి దూరంగా ఒంటరితనం కోరుకోవడం, దురలవాట్లను ప్రేరేపించడం, అశ్లీల సైట్లకు అలవాటు పడడం, పనిలో శ్రద్ధ తగ్గడం, స్థూలకాయ రుగ్మతలు, అనవసర వస్తువులు ఆన్‌లైన్‌లో కొనడం, నిద్రలేమి, సైబర్ నేరాలు మె?దలగు విష ప్రభావాలను సమాజం చవిచూడవలసి వస్తున్నది. అంతర్జాల నేరాలను కట్టడి చేయడానికి సైబర్ నేరాల అదుపుకు సంబంధించిన కొత్త చట్టాలు కూడా అందుబాటుకి రావడం చూస్తున్నాం. కంప్యూటర్ అక్షరాస్యత కనీస అర్హత అవుతున్నది. నిరక్షరాస్యులు కూడా ఇంటర్నెట్‌ను వినియోగిస్తున్నారు. నిత్య జీవితంలో మనిషిని అంతర్జాలం చుట్టేస్తున్నది. ఇలాంటి ఇంటర్నెట్‌ను సురక్షితంగా మానవాళి సుస్థిరాభివృద్ధికి వాడుతూ, దుష్ప్రభావాలకు దూరంగా ఉంటూ, సుఖశాంతులు, సంపదలతో వసుదైక కుటుంబాన్ని నిర్మించు కుందాం. అంతర్జాలాన్ని ఆత్మసౌందర్య వికాసానికి, సులభతర జీవన విధానానికి వినియోగించు కుందాం. 'ఇంటర్నెట్ ఈజ్ ఫర్ బెట్టర్‌మెంట్' అనే నినాదాన్ని ప్రచారం చేద్దాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

---

## యుకె ప్రధానిగా శ్రీ రుషిసునక్ పదవీబాధ్యతలను స్వీకరించిన సందర్భంలో ఆయనతో మాట్లాడిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 28: శ్రీ రుషి సునక్ తో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మాట్లాడారు. శ్రీ రుషి సునక్ యునైటెడ్ కింగ్ డమ్ (యుకె) కు ప్రధాని గా పదవీబాధ్యతల ను స్వీకరించిన సందర్భం లో ఆయన కు ప్రధాన మంత్రి అభినందనల ను తెలిపారు.

"ఈ రోజు న శ్రీ ఏఖీతిబష్ట్రతిూబీనిజీఎ తో మాట్లాడిన తరువాత నాకు ఆనందం కలిగింది. యుకె కు ప్రధాని గా పదవీబాధ్యతల ను స్వీకరించినందుకు గాను ఆయన ను అభినందించాను. మన విస్తృత వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత గా బలపరచడం కోసం మేం కలసి పనిచేస్తాం. ఒక సమగ్రమైనటువంటి మరియు సంతులితమైనటువంటి ఎఫ్ టిఎ ను త్వరిత గతి న పూర్తి చేయడానికి ఉన్న ప్రాముఖ్యం పట్ల సైతం మేం సమ్మతి ని వ్యక్తం చేశాం." అని పేర్కొన్నారు.

## నవంబర్ 1 నుంచి తిరుపతిలో టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు



తిరుపతి, అక్టోబర్ 28:తిరుమల : నవంబర్ 1 నుంచి ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీని టీటీడీ పునఃప్రారంభించనున్నదని, డిసెంబర్ 1 నుంచి వీఐపీ బ్రేక్ దర్శన వేళలను ప్రయోగాత్మకంగా మారుస్తామని టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈవో మాట్లాడుతూ.. ఈ ఏడాది ఏప్రిల్ 12వ తేదీ నుంచి తిరుపతిలో స్లాటెడ్ సర్వ దర్శనం (ఎస్ఎస్‌డీ) టోకెన్ల జారీ విధానాన్ని టీటీడీ నిలిపివేసినట్లు తెలిపారు. అయితే యాత్రికుల సౌకర్యార్థం గత బోర్డు సమావేశంలో ుూఆ టోకెన్ల జారీని పునరుద్ధరించాలని ఐఆ బోర్డు నిర్ణయించింది. కోటా అయిపోయే వరకు రోజు వారీగా భక్తులకు ుూఆ టోకెన్లు జారీ చేయబడతాయి.

తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, ఐఐఎన్‌సీలో టోకెన్లు జారీ చేయనున్నట్లు తెలిపారు. అన్ని సౌకర్యాలతో కూడిన కౌంటర్లను ఏర్పాటు చేశారు. శని, ఆది, సోమ, బుధవారాల్లో 20 వేల నుంచి 25 వేల టోకెన్లు జారీ చేయగా, మంగళ, గురు, శుక్రవారాల్లో 15 వేల టోకెన్లు మాత్రమే కేటాయిస్తారు. ప్రస్తుతం ఉన్న యాత్రికుల పరిస్థితి ఆధారంగా రోజుకు పెంచడం, తగ్గించడం విచక్షణ. కోటా ఆధారపడి ఉంటుంది, ఇూ నిర్వహించబడింది. సాధారణ యాత్రికుల నిరీక్షణ సమయాన్ని తగ్గించేందుకు, ట్రయల్ ప్రాతి పదికన డిసెంబర్ 1 నుంచి ఉదయం 8 గంటలకు వీఐపీ దర్శన సమయాలను మార్చాలని బోర్డు నిర్ణయించినట్లు ఈఓ తెలిపారు. ఇది మరింత సాధారణ యాత్రికులకు దర్శన సౌకర్యానికి ప్రయోజనం చేకూరుస్తుంది మరియు వసతిపై ఒత్తిడిని తగ్గించే అవకాశం ఉంది. ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి టికెట్ హోల్డర్‌లకు తిరుపతిలోని మాధవం విశ్రాంతి గృహంలో వసతి కల్పిస్తామని ఆయన తెలిపారు. రిసెప్షన్ డీఈవో హరీంద్రనాథ్, ఆలయ పీష్కార్ శ్రీహరి పాల్గొన్నారు.

ఉమ్మడిశెట్టి సత్యాదేవి సాహితీ అవార్డు -2022!



కవి మిత్రులకు విజ్ఞప్తి

* 35 వ ' ఉమ్మడిశెట్టి సత్యాదేవి సాహితీ అవార్డు_2022' కోసం కవుల నుండి కవితా సంపుటాలను ఆహ్వానిస్తున్నాము.

* అవార్డు పరిశీలన కోసం 2022 సం.లో ప్రచురింప బడిన కవితా సంపుటాలను మాత్రమే పంపుకోవాలి.

*ఎంపికైన అవార్డు విజేతకు 6000 రూ నగదు మరియు షీల్డ్ తో సత్కారం ఉంటుంది.

* 31.12.2022 తేదీ లోగా నాలుగు ప్రతులు ఈ చిరునామాకు పంపి సహకరించగలరు



డా. ఉమ్మడిశెట్టి రాధేయ,
( అవార్డు వ్యవస్థాపకులు )
13.1.606.1 షిర్డీ నగర్,
రెవిన్యూ కాలనీ
అనంతపురం- 515001
మొబైల్:9985171411

## బొగ్గు మంత్రిత్వ శాఖ & అనుబంధ సంస్థల ద్వారా స్వచ్ఛతా ఉద్యమం మరియు అవగాహన కార్యక్రమం

న్యూఢిల్లీ, అక్టోబర్ 28: బొగ్గు మంత్రిత్వ శాఖ మరియు దాని అనుబంధ సంస్థలలో ప్రత్యేక స్వచ్ఛతా ఉద్యమం 2.0లో భాగంగా ఎంఓసి మరియు దాని అనుబంధ సంస్థలు అనుసరించిన కొన్ని ఉత్తమ అభ్యాసాలు జాబితా చేయబడ్డాయి:

స్వచ్ఛతా ఉద్యమంలో కొన్ని ఉత్తమ అభ్యాసాల్లో భాగంగా హైదరాబాద్ ఎన్‌సిసిఎల్‌లోని కొత్తగూడెం ఏరియా స్క్రాప్ యార్డ్ క్రాప్ ల్యాండ్‌గా మార్చబడింది.

ఒడిశాలోని ఎంసిఎల్ అన్ని కాలనీలకు కాల్ సెంటర్ ఏర్పాటు చేయబడింది. ఎంసీఎల్ ఒడిశాలోని మొత్తం 37 కాలనీల ఏఎంసీ పనులు కాల్ సెంటర్‌తో అనుసంధానించబడ్డాయి మరియు కాల్ సెంటర్ ద్వారా ఫిర్యాదుల పరిష్కారం జరుగుతుంది.

రాంచీ సమీపంలోని పాఠశాలలు/గ్రామాల్లో ఆరోగ్యం, పరిశుభ్రతపై సిసిఎల్ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. అలాగే చెత్తను మెరుగైన పద్దతుల్లో సేకరించేందుకు సమీపంలోని ప్రాంతాలు/పాఠశాలలకు డస్ట్‌బిన్‌లను పంపిణీ చేస్తోంది.

నాగ్‌పూర్ కాలనీలు, గ్రామాలు, బహిరంగ ప్రదేశాల్లో స్వచ్ఛత ర్యాలీలు, నుక్కడ్ నాటక్, పాఠశాల పిల్లలకు పోటీలు మొదలైన వాటి రూపంలో డబ్ల్యుసిఎల్ పరిశుభ్రత/అవగాహన డ్రైవ్‌లను నిర్వహించింది.

ప్రత్యేక స్వచ్ఛతా ఉద్యమం 2.0లో భాగంగా ఎస్ఈసిఎల్ భట్‌గావ్‌లో 0.5 ఎంఎల్‌డి సామర్థ్యం కలిగిన మురుగునీటి శుద్ధి కర్మాగారాన్ని (ఎస్‌టిపి) భట్‌గావ్ విధానసభ ఎమ్మెల్యే శ్రీ వరస్నాథ్ రాజ్వాడే ప్రారంభించారు.

కాలనీల నుండి గృహ వ్యర్థాలను ప్రతిరోజూ ట్రై-సైకిల్/ట్రక్కులో సేకరించి మున్సిపాలిటీ గుర్తించిన ప్రదేశాలలో వేరుచేయడం జరుగుతుంది. బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనల ప్రకారం అధీకృత రీసైక్లర్‌లకు బయో మెడికల్ వేస్ట్ అందించబడుతుంది.

పర్యావరణ నష్టాన్ని నివారించడానికి ప్రమాదకర ఉ ఈ-వ్యర్థాల స్క్రాప్ మెటీరియల్‌లను ప్రత్యేకంగా మూసి ఉన్న ప్రాంగణంలో ఉంచుతారు. పర్యావరణ పరిరక్షణ మార్గదర్శకాలను అనుసరించి ఈ వ్యర్థాల తొలగింపు ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుగుతుంది. ఈ-వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్ 2016 ప్రకారం ఉపయోగించిన నూనె, బ్యాటరీలు మరియు ఖాళీ ఆయిల్ బ్యారెల్స్ వంటి ప్రమాదకర వ్యర్థాలను రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధీకృత రీసైక్లర్‌లకు అందజేస్తారు.

ఉత్పత్తి చేయబడిన బయోమెడికల్ వ్యర్థాలు (ఆసుపత్రులు మరియు డిస్పెన్సరీలు) సూచించిన నిబంధనల ప్రకారం పసుపు, ఎరుపు, తెలుపు, నీలం మరియు నలుపు వంటి రంగు కోడెడ్ బ్యాగ్‌లలో వర్గీకరించబడతాయి మరియు అధీకృత వేస్ట్ మేనేజ్‌మెంట్ ఏర్పాట్ల ద్వారా సురక్షితంగా తొలగించబడతాయి.

ముక్తి మిషన్ వ్యవస్థాపకురాలు శ్రీమతి రష్మీ సాహా ముఖ్య వక్తగా చేరడంతో ఒడిశాలోని సంబల్‌పూర్ జిల్లా ధన్‌కౌడ బ్లాక్‌లోని బసంత్‌పూర్ గ్రామంలో గ్రామీణ మహిళలకు మానసిక ఆరోగ్యం ఱ వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన శిబిరం నిర్వహించబడింది.

స్వచ్ఛతా రథ్‌ల ద్వారా పరిశుభ్రతపై అవగాహన: పరిశుభ్రత మరియు పారిశుధ్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఎన్‌సిఎల్,ఎంపీ స్వచ్ఛతా రథ్‌లను ఏర్పాటు చేసింది.

వాల్ పెయింటింగ్ అనేది ఒక శక్తివంతమైన కమ్యూనికేషన్ సాధనం, ఇది పరిశుభ్రత సందేశాన్ని అందించడానికి ఎన్‌సిఎల్‌లో ఉపయోగించబడుతుంది. పరిశుభ్రమైన పరిసరాలను నిర్వహించడం పట్ల అభ్యాసాలను పాటించేలా ప్రజలను ప్రేరేపించడంలో అది సృష్టించే ప్రభావం యొక్క పరిమాణాన్ని ఎన్‌సిఎల్ పూర్తిగా అర్థం చేసుకుంది.

ప్రజలకు సందేశాన్ని తెలియజేయడానికి శక్తివంతమైన సాధనాల్లో డిస్‌ప్లే బ్యానర్‌లు ఒకటి. కీలకమైన ప్రదేశాలలో బ్యానర్‌లను ఉంచడం, స్వచ్ఛతా రథ్‌లో ఎల్‌ఈడీ స్క్రీన్‌ల ద్వారా సందేశాన్ని ప్రదర్శించడం వంటి విభిన్న మార్గాల ద్వారా సందేశాలను ప్రదర్శించడంలో ఎన్‌సిఎల్ కొన్ని వినూత్న ఆలోచనలను కూడా అవలంబించింది.

నుక్కడ్ నాటకం అనేది ప్రజలలో సామాజిక స్పృహ కలిగించడానికి ప్రదర్శించే ఒక కళారూపం. భారతీయ సమాజంలో సామాజిక అవగాహన సాధనంలో నుక్కడ్ నాటకాలు ఎల్లప్పుడూ అంతర్భాగంగా ఉన్నాయి. వివిధ ప్రాంతాలు/యూనిట్లలో ఎన్‌సిఎల్ నుక్కడ్ నాటకాలను నిర్వహిస్తోంది.

వ్యక్తిగత పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను ప్రదర్శించడానికి సెమినార్లు మరియు కౌన్సెలింగ్ సెషన్‌లను ఎన్‌సిఎల్ నిర్వహిస్తోంది. ఇది పరిశుభ్రమైన కార్యాలయం మరియు నివాస వసతిని నిర్వహించడానికి సమగ్ర శుభ్రపరచడం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తుంది.

## గజ్వేల్ - కొడకండ్ల మధ్య పూర్తయిన రైల్వే లైన్.. ముమ్మరంగా 'మనోహరాబాద్- కొత్తపల్లి' పనులు



హైదరాబాద్, అక్టోబర్ 28:మనోహరాబాద్ - కొత్తపల్లి కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టు పనులు ముమ్మరంగా శరవేగంగా సాగుతున్నాయి. గజ్వేల్ - కొడకండ్ల మధ్య పూర్తయిన రైల్వే లైన్ పనులు ఇటీవలే పూర్తయ్యాయి. 2006 - 07 సంవత్సరంలోనే ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఓకే చెప్పింది. అంతే కాదు 151 కిలోమీటర్ల దూరానికి గాను రూ.1160 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టుకు శాఖా పరంగా అన్ని అనుమతులు మంజూరు చేసింది.

కాగా వివిధ కారణాలతో ఆలస్యం కావడం ఆ తర్వాత ప్రాజెక్టు వ్యయాన్ని రూ. 1373కోట్లకు పెంచుతూ సవరణ అనుమతులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో ఏర్పాటు చేయిస్తుండడంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా మొత్తం వ్యయంలో 1/3 వంతును పంచుకోవాల్సి ఉంది. అలాగే మనోహరాబాద్ - కొత్తపల్లి నూతన రైల్వే లైన్ కోసం ఇందుకు అవసరమైన భూమిని ఉచితంగా అందించాల్సి ఉంటుంది. అలాగే ప్రాజెక్టు పనులు ప్రారంభించిన తర్వాత మొదటి 5 సంవత్సరాలకు చెల్లించే ఆ మొత్తాన్ని అందజేయాల్సి ఉంటుంది.

### ఐదు దశల్లో ఎంతెంత

మనోహరాబాద్ - కొత్తపల్లి నూతన రైల్వే ప్రాజెక్టు 5 దశల్లో అమలు చేయనున్నారు. ఇందులో మొదటి దశలో భాగంగా ఫేజ్ 1 కింద మనోహరాబాద్ - గజ్వేల్ వరకు 32 కిలో మీటర్లు అలాగే ఫేజ్ - 2 కింద గజ్వేల్ - కొడకండ్ల వరకు 12 కిలోమీటర్లు, ఫేజ్ - 3 కింద కొడకండ్ల - దుద్దెడ వరకు 21 కిలో మీటర్లు ఫేజ్ 4 కింద దుద్దెడ - సిద్దిపేట 11 కిలో మీటర్లు అలాగే సిద్దిపేట - సిరిసిల్ల 37 కిలో మీటర్లు , ఫేజ్ - 5 కింద సిరిసిల్ల కొత్తపల్లి 38 కిలో మీటర్లు మేర రైల్వే ట్రాన్ పనులు చేపట్టాల్సి ఉంది. అయితే వీటిలో మనోహరాబాద్ - గజ్వేల్ మధ్య 32 కిలో మీటర్ల ఫేజ్ -1 సెక్షన్ 2020 ఆగస్టులో పూర్తయింది. ఫేజ్ -2 సెక్షన్ గజ్వేల్ - కొడకండ్ల మధ్య 12 కిలో మీటర్ల దూరం వరకు 2022 ఫిబ్రవరిలో పూర్తయింది. మిగిలిన సెక్షన్ పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి.

ఇక మేడ్చల్ , సిద్దిపేట , మెదక్ , సిరిసిల్ల ఱ కరీంనగర్ జిల్లాల ప్రజలు హైదరాబాద్ - కరీంనగర్ (మనోహరాబాద్- కొత్తపల్లి మీదుగా) రైలు మార్గాన్ని భారతీయ రైలు మ్యాప్‌లో ఇప్పటి వరకు ఇంకా చేర్చక పోవడంతో దీనిని కూడా అనుసంధానించాలని ఈ ప్రాంతవాసులు కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు.

ఈ కొత్త లైన్ చాలా కీకలమైనది కూడా. తెలంగాణలోని ముఖ్యమైన పట్టణాలతో కూడిన ప్రాంతాలను చుట్టుకుంటూ మరీ ముఖ్యంగా దర్శనీయ యాత్రా స్థలాలను చుట్టేసుకుంటూ వెళ్లనుంది. దీంతో ఈ రైలు కనెక్టివిటి కొత్త శకానికి నాంది పలుకుతుందని ఈ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. శివుని అనుగ్రహం కోసం వేములవాడకు వెళ్లే లక్షలాది యాత్రికులు అలాగే సిద్దిపేట చేనేత కార్మికులు, గజ్వేల్ వ్యాపార వర్గాల కోం ఈ ప్రాజెక్టు ప్రయాణ సౌలభ్యంతో కొత్త ఒరవడికి నాందికానుంది.

ఈ కొత్తలైన్ పూర్తయిన తర్వాత ఇది రవాణా రంగం అభివృద్ధికి ఒక ముందడుగు మాత్రమే కాకుండా మెటో నగరాలకు ప్రయాణాన్ని సౌకర్యవంతంగా మరియు సులభంగా చేయడం ద్వారా అనేక మందికి సాధికారతకు మూలం కానుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి పనుల ద్వారా ఈ ప్రాంతంలోని పలు వర్గాల ప్రజలకు ఉపాధి లభించనుంది.

## సాగునీరిచ్చి రైతులను ఆదుకుంటాం : మంత్రి జయరాం



అమరావతి: అక్టోబర్ 28: కర్నూల్ జిల్లా ఆలూరు నియోజక వర్గంలో హలహర్వి, హోలగుంద మండలాలలో ప్రవహించే లో లెవెల్ కాల్వకి నీరు అందించి రైతులను ఆదుకోవాలి హోలహర్వి మండల రైతులు మంత్రి జయరాంని కోరారు. ఈ సందర్భంగా మంత్రి క్యాంప్ కార్యాలయంలో నియోజక ఇన్‌చార్జి నారాయణస్వామి ఆధ్వర్యంలో కలిశారు. రైతులు వేసిన పంటలు అధిక వర్షానికి పత్తి, మిరప, వరి ఇతర పంటలు దెబ్బతిన్నాయి. మరో పక్క లో లెవెల్ కెనాల్ లో నీటి ప్రవాహాన్ని గత 15 రోజులుగా ఆపేశారు. కాల్వ పనులు త్వరగా పూర్తి చేయాలని మంత్రి జయరాం లో లెవెల్ కెనాల్ అధికారులను ఆదేశించారు. లో లెవెల్ కెనాల్ అధికారులు ఫోన్లో మాట్లాడుతూ.. నవంబర్ మొదటి వారంలో లో లెవెల్ కెనాల్ కు నీరును వదులుతామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లింగప్పా, చింతకుంట సొసైటీ చైర్మన్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ బీమప్ప చౌదరి, వైస్ ఎంపీపీ నగేష్ నాయుడు, వైఎస్సార్సీపీ నాయకులు కర్ణ, బసవరాజు, దిబ్బలింగా, గోవిందు, నిత్రవటి లక్ష్మన్న, రైతులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు బ్యారేజ్‌కి నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేరు పెడుతున్నాం..సీఎం జగన్



అమరావతి: అక్టోబర్ 28:ఏపీ సీఎం జగన్ నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం నేలటూరిలో పర్యటించారు. జన్కో మూడో యూనిట్ ను ప్రారంభించారు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి. అనంతరం సీఎం జగన్ మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యుత్ రంగంలో ఇవాళ మరో ముందడుగు వేసినట్లు వెల్లడించారు. అత్యాధిక సాంకేతిక టెక్నాలజీ తో ఏపీ జెన్కో ఈ ప్లాంట్ ను నిర్మించిందని.. ఇందుకు జెన్కోకు సీఎం జగన్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లాకి వరాల జల్లు కురిపించారు జగన్. ఎన్నికల సమయంలో సర్వేపల్లి నియోజకవర్గానికి ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు వచ్చానని అన్నారు. రూ. 36 కోట్ల మేర నాన్ ఫిషర్ మెన్ ప్యాకేజ్ ను నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో వేస్తున్నామని అన్నారు. రూ.25 కోట్లతో మిని ఫిషింగ్ హార్బర్ పనులు చేపడుతున్నామన్నారు. పెన్నా నది పై ముదివర్తి వద్ద రూ.93 కోట్ల తో సబ్ మెర్సబుల్ కాజ్ వే నిర్మిస్తామన్నారు.ఎన్నో ఏళ్లుగా అడుగుతున్నా గత ప్రభుత్వాలు వీటిని పట్టించు కోలేదన్నారు సీఎం జగన్. నెల్లూరు బ్యారేజ్ కు నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేరు పెడుతున్నామన్నారు. అందరి మంచి కోసమే ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఉప్పుకాలువ పై హై లెవెల్ బ్రిడ్జి ని మంజూరు చేస్తున్నామన్నారు. నక్కల వాగు పై రూ.10 కోట్లతో బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

## ఐసెట్ తుది విడత సీట్ల కేటాయింపు పూర్తి.. 83 కాలేజీల్లో వంద శాతం సీట్లు భర్తీ

హైదరాబాద్, అక్టోబర్ 28:టీఎస్ ఐసెట్ తుది విడత సీట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తి అయ్యింది. మొత్తంగా ఎంబీఏలో 21983 సీట్లు భర్తీ కాగా, ఎంసీఏలో 2865 సీట్లు భర్తీ అయ్యాయి. ఎంసీఏ సీట్లు వంద శాతం భర్తీకాగా ఎంబీఏ సీట్లు మాత్రం 2295 సీట్లు మిగిలాయి. 83 కాలేజీల్లో వంద శాతం సీట్లు నిండాయి. అందులో 15 యూనివర్సిటీలు ఉండగా, 68 ప్రైవేట్ కాలేజీలు ఉన్నాయి. రాష్ట్రంలో మొత్తం 254 ఎంబీఏ కాలేజీల్లోని 24278 సీట్లల్లో 21983 సీట్లు భర్తీ అయ్యాయి. 48 ఎంసీఏ కాలేజీల్లోని 2865 సీట్లల్లో వంద శాతం నిండాయి. ఈనెల 31వ తేదీ వరరు సీటు పొందిన అభ్యర్థులు కాలేజీల్లో రిపోర్ట్ చేయాలని అధికారులు తెలిపారు.

## ఏవియన్ ఇన్ఫ్లుయెంజా వ్యాప్తిపై పరిశోధించేందుకు కేరళకు అత్యున్నత స్థాయి బృందాన్ని పంపుతున్న కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ, అక్టోబర్ 28: కేరళలో ఏవియన్ ఇన్ఫ్లుయెంజా (బర్డ్ ఫ్లూ) వ్యాప్తిపై పరిశోధించేందుకు ఒక అత్యున్నత స్థాయి బృందాన్ని ఆ రాష్ట్రానికి పంపాలని కేంద్ర ఆరోగ్య ఢకుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ఏవియన్ ఇన్ఫ్లుయెంజా వ్యాప్తిపై ఈ బృందం సవివరంగా శోధించి సిఫార్సులతో కూడిన ఒక నివేదికను కేంద్రానికి సమర్పిస్తుంది.

మొత్తం ఏడుగురు నిపుణుల కేంద్ర బృందం కేరళకు వెళ్తోంది. ఢిల్లీలోని 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్యూబర్క్యులోసిస్ ఢ రెస్పిరేటరీ డిసీజెస్', 'నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్', 'ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్', చెన్నైలోని 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమియాలజీ' నిపుణులు ఈ బృందంలో ఉన్నారు. బెంగుళూరులో ఉన్న ఆరోగ్య ఢ కుటుంబ సంక్షేమ శాఖ ప్రాంతీయ కార్యాలయం సీనియర్ ఆర్.డి. డాక్టర్ రాజేష్ కేదామణి ఈ బృందానికి నాయకత్వం వహిస్తారు.

కేరళలో పెరుగుతున్న ఏవియన్ ఇన్ఫ్లుయెంజా కేసులను నిర్వహించడానికి ఆ రాష్ట్ర ఆరోగ్య విభాగాలకు కేంద్ర బృందం సాయం చేస్తుంది. ప్రజారోగ్య చర్యలు, నిర్వహణ మార్గదర్శకాలు, పద్ధతుల గురించి సూచనలు చేస్తుంది.

## అజ్మీర్ దర్గాలో చాదర్‌ని సమర్పించిన ..ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్, అక్టోబర్ 28:రాజస్థాన్ లోని అజ్మీర్ దర్గాని సందర్శించారు టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. ఈ సందర్భంగా అజ్మీర్‌లోని ఖ్వాజా మోహియుద్దీన్ చిస్తీ దర్గాను సందర్శించి చాదర్‌ను సమర్పించారు. దర్గా పెద్దలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు ఆమె పేర్కొన్నారు. మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ చేస్తున్న కృషిని ఆమె మత పెద్దలకు వివరించారు. కేసీఆర్ నాయకత్వంలో లౌకికత్వానికి తెలంగాణ ప్రతీకగా నిలుస్తోందన్నారు. అనంతరం పుష్కర్, శ్రీనాథ్‌జీ దేవాలయాన్ని ఎమ్మెల్సీ కవిత సందర్శించి పూజలు చేశారు. ఆమె వెంట బోధన్ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా, కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆజం అలీ, కుద్దూస్, నవీద్ ఇక్బాల్, అలీం తదితరులు ఉన్నారు.

## బస్సుల కోసం రోడ్డెక్కిన విద్యార్థులు- గంటకు పైగా ట్రాఫిక్ జామ్..

-బుచ్చి గూడ వద్ద విద్యార్థుల ఆందోళన..
-సీఎం రావాలంటూ విద్యార్థుల నినాదాలు
-పాఠశాలలకు ఎలా వెళ్లాలి అంటూ విద్యార్థుల నిలదీత
-షాద్ నగర్ ఆర్టీసీ డిపో అధికారుల తీరుపై నిరసన



రంగారెడ్డి, అక్టోబర్ 28: ఉదయం వేళ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు కనీస బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కోవిడ్ సీజన్ నుండి నేటి వరకు బస్సుల రాకపోకల్లో షాద్ నగర్ డిపో అధికారులు మార్పులు చేశారు. చాలా బస్సులను రద్దు చేశారు. దీంతో ఉదయం పూట ఒకే బస్సు ఈ రూట్ లో ఉండడంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా ఉండడంతో బస్సు సరిపోకపోవడం అనేక సమస్యలతో విద్యార్థులు సతమతం అవుతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంతో చివరికి విసిగి వేసారిన విద్యార్థులు అందరూ ఏకమై బుచ్చిగూడ, వెలిజర్ల మధ్య బస్సులు ఆపి గంటకు పైగా రాస్తారోకో నిర్వహిస్తున్నారు. సీఎం రావాలి.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. డిపో అధికారులు డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం బుచ్చి గూడ వద్ద ఈ సంఘటన నెలకొంది. షాద్ నగర్ నుండి కొత్తపేట రూట్ లో బస్సు కోసం విద్యార్థులు పరితపిస్తున్నారు.

చాలా కాలంగా పాఠశాలలకు సరైన సమయంలో వెళ్లలేక అవస్థలు పడుతున్నారు. ఎంతో కాలంగా విసిగి వేసారి విద్యార్థులు బస్సులు అడ్డగించి బైఠాయించారు. సీఎం రావాలి ఆర్టీసీ అధికారులు డౌన్ డౌన్, ప్రజా ప్రతినిధులు డౌన్ డౌన్ అంటూ అక్కడ నినాదాలు చేశారు. గతంలో కొత్తపేట రూట్లో బైరఖాన్ పల్లి, సంగేమ్ సెటిల్, కొత్తపేట, కడ్తాల రూట్లకు సంబంధించి బస్సుల సౌకర్యం ఉండేది. ఇప్పుడు కోవిడ్ తర్వాత ఈ రూట్లో బస్సులు అన్నీ నిలిపివేశారు. దీంతో విద్యార్థులకు ప్రయాణ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం ఉదయం విద్యార్థులు బస్సులు నిలిపి దాని ముందు బైఠాయించి నిరసన తెలిపారు. వెంటనే సీఎం రావాలి తమకు హామీ ఇవ్వాలి అంటూ భీష్మించుకు కూర్చున్నారు. ఎవరు సర్ది చెప్పిన వినడం లేదు. కొత్త పేట్ నుండి షాద్ నగర్ ఉదయం 8:00 లకు రావాల్సిన బస్సులో 40 మంది పట్టాల్సిన బస్ లో 150 మందిని ఎక్కించుకుని బస్ పోనిచ్చారు. మిగిలిన మరికొంతమంది విద్యార్థులు రోడ్డుపై వదిలేశారు దీంతో విద్యార్థులు ధర్నాకు దిగారు.

## రాజీవ్ స్వగృహ ఫ్లాట్‌ల రెండో దశ విక్రయం.. లాటరీ దరఖాస్తు గడువు నవంబర్ 2కు పొడిగింపు

హైదరాబాద్, అక్టోబర్ 28:హైదరాబాద్ బండ్లగూడ, పోచారంలలోఉన్న రాజీవ్ స్వగృహ ఫ్లాట్‌ల విక్రయానికిగాను నిర్వహించే రెండవ దశ లాటరీకి దరఖాస్తు గడువును హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్ఎండీఏ) పొడిగించింది. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ లాటరీకి దరఖాస్తు గడువు బుధవారంతో ముగిసింది. అయితే తాజాగా ఈ గడువును నవంబర్ 2 దాకా పొడిగించినట్లు హెచ్ఎండీఏ ప్రకటించింది. ఈ ప్రాజెక్టుల్లో ఉన్న త్రీ బీహెచ్‌కే, టూ బీహెచ్‌కే, వన్ బీ హెచ్‌కే ఫ్లాట్‌ల కొనుగోలుకు విశేష స్పందన వస్తుండడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు హెచ్ఎండీఏ అధికారులు తెలిపారు. జూన్‌లో నిర్వహించిన తొలి దశ లాటరీలో ఇప్పటికే చాలా వరకు ఫ్లాట్లు అమ్ముడయ్యాయని, రెండవ దశ లాటరీలో కొన్ని ఫ్లాట్లు మాత్రమే మిగిలి ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

# పదాతి దళ 76వ దినోత్సవాన్ని జరుపుకున్న భారత సైన్యం



న్యూఢిల్లీ, అక్టోబర్ 28: భారత సైన్యం లో అతిపెద్ద పోరాట విభాగమైన పదాతిదళం దేశానికి అందించిన సేవలు గుర్తించడానికి ప్రతి సంవత్సరం అక్టోబరు 27న పదాతి దళ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోంది. అక్టోబర్ 27వ తేదీ భారతదేశ చరిత్రలో అత్యంత ప్రత్యేకమైన ప్రాముఖ్యతను కలిగి ఉంది. 1947 అక్టోబర్ 27వ తేదీన భారత సైన్యంలోని పదాతి దళం శ్రీనగర్ విమానాశ్రయంలో దిగింది. శ్రీనగర్ విమానాశ్రయంలో దిగిన పదాతి దళం శివార్ల నుంచి ఆక్రమణదారులను తరిమి కొట్టింది. తన ధైర్య సాహసాలతో పదాతి దళం పాకిస్తాన్ మద్దతుతో జమ్మూ మరియు కాశ్మీర్ రాష్ట్రాన్ని ఆక్రమించడానికి జరిగిన గిరిజనుల దాడిని తిప్పి కొట్టి జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని రక్షించింది.

2022 పదాతి దళ దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతి సేవలో అత్యున్నత త్యాగం చేసిన పదాతి దళానికి చెందిన అమరులకు నివాళులు అర్పిస్తూ ఈ రోజు నేషనల్ వార్ మెమోరియల్ వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచారు. డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్, లెఫ్టినెంట్ జనరల్ బి ఎస్ రాజు, వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్, రెజిమెంట్స్ కల్నల్‌లతో కలిసి పుష్పగుచ్ఛాలు ఉంచారు. పదాతి దళానికి ఎనలేని సేవలు అందించిన లెఫ్టినెంట్ కల్నల్ రామ్ సింగ్ సహారన్ కీర్తి చక్ర (రిటైర్డ్), సబ్ మేజర్ గౌరవ కెప్టెన్ యోగేంద్ర సింగ్ యాదవ్ పరమవీర చక్ర (రిటైర్డ్) మరియు సెప్ సర్దార్ సింగ్ వీర్ చక్ర (రిటైర్డ్) లు అనుభవజ్ఞుల తరపున పుష్పగుచ్ఛాలు ఉంచారు.

శ్రీనగర్ లో పదాతి దళం దిగి 76 సంవత్సరాలు పూర్తైన సందర్భాన్ని పురస్కరించుకుని ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఉధంపూర్ (జమ్మూకాశ్మీర్ ), అహ్మదాబాద్ (గుజరాత్), వెల్లింగ్టన్ (తమిళనాడు) , షిల్లాంగ్ (మేఘాలయ ) నుంచి ద్విచక్ర వాహన ర్యాలీలు ప్రారంభమయ్యాయి. నేషనల్ వార్ మెమోరియల్ వద్ద ర్యాలీ ని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ ప్రారంభించారు. పదాతి దళ సైనికుల పరాక్రమానికి, త్యాగాలకు నివాళులు అర్పించేందుకు బయలుదేరిన సిబ్బంది మార్గమధ్యలో వీర్ నారీలు, అనుభవజ్ఞులు, ఎన్‌సిసి క్యాడెట్‌లు మరియు విద్యార్థులతో మాట్లాడారు. 10 రోజుల పాటు 8000 కిలోమీటర్లకు పైగా దూరాన్ని అధిగమించారు. పదాతి దళ దినోత్సవం సందర్భంగా పదాతి దళం డైరెక్టర్ జనరల్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. శౌర్యం, త్యాగం, విధి పట్ల నిస్వార్థ భక్తి మరియు వృత్తి నైపుణ్యం యొక్క ప్రధాన విలువకు తమను తాము పునరంకితం చేసుకోవాలని మరియు దేశ సమగ్రత మరియు సార్వభౌమత్వాన్ని రక్షించే వారి సంకల్పంలో తిరుగులేని విధంగా ఉండాలని తన సందేశంలో పదాతి దళం డైరెక్టర్ జనరల్ ఉద్బోధించారు.

## రెండవ జి20 ఆరోగ్య మంత్రుల సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించిన డాక్టర్ మన్సుఖ్ మాండవీయ

న్యూఢిల్లీ, అక్టోబర్ 28: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ భారత ప్రభుత్వం ఆరోగ్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ అన్నారు. భవిష్యత్తు తరాలు ఆరోగ్యకర జీవితాలను గడిపేందుకు దోహదపడే ప్రపంచ స్థాయి ఆరోగ్య వ్యవస్థ అభివృద్ధికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు భారతదేశం సిద్ధంగా ఉందని డాక్టర్ మాండవీయ తెలిపారు. రెండవ జి20 ఆరోగ్య మంత్రుల సమావేశాన్ని ఉద్దేశించి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ

ఈ రోజు మాట్లాడారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో గుర్తించిన కీలక అంశాలు అమలు జరుగుతున్న తీరును రెండవ జి20 ఆరోగ్య మంత్రుల సమావేశం సమీక్షించింది.

ఈ సందర్భంగా డాక్టర్ మన్సుఖ్ మాండవీయ మాట్లాడుతూ "భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని పటిష్ట ప్రపంచ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను రూపొందించడానికి అవసరమైన సహకారం అందించేందుకు భారతదేశం సిద్ధంగా ఉంది " అని పేర్కొన్నారు. పటిష్ట ఆరోగ్య వ్యవస్థను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని డాక్టర్ మాండవీయ అన్నారు. దీనికి అవసరమైన నిధులు సమీకరణ అంశాన్ని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలను సమావేశం చర్చించింది. ప్రస్తుతం అమలు జరుగుతున్న ప్రపంచ ఆరోగ్య వ్యవస్థలో ఉన్న లోపాలను గుర్తించాలని సూచించారు. లోపాలను గుర్తించి సమగ్ర పటిష్ట ఆరోగ్య వ్యవస్థ అభివృద్ధి ఆరోగ్య అత్యవసర నిర్వహణ కోసం చురుకైన మరియు ప్రతిస్పందించే వ్యవస్థ ఆవశ్యకతను డాక్టర్ మాండవీయ తన ప్రసంగంలో ప్రముఖంగా ప్రస్తావించారు.

అంతరాయం లేకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రజలు మరియు వస్తువులు ప్రయాణించేలా చూసేందుకు ప్రతిపాదించిన గ్లోబల్ ఫెడరేటెడ్ పబ్లిక్ ట్రస్ట్ డైరెక్టరీకి జి 20 దేశాలు సహకారం అందించాలని డాక్టర్ మాండవీయ కోరారు.

## పారిశుద్ధ్యం కోసం పరిశ్రమల ప్రోత్సాహం అంతర్గత వాణిజ్య విభాగం (డీపీఐఐటీ) ప్రత్యేక ప్రచారం 2.0ని ప్రారంభించింది

న్యూఢిల్లీ, అక్టోబర్ 28: కేంద్రం పరిశ్రమల ప్రోత్సాహం ఢ అంతర్గత వాణిజ్య విభాగం (డీపీఐఐటీ) ప్రత్యేక ప్రచారం 2.0 కింద స్వచ్ఛతా కార్యక్రమం విజయవంతానికి పూర్తి ప్రయత్నాలు చేస్తోంది. ఇందుకోసం డిపార్ట్‌మెంట్ 95 ప్రచార స్థలాలను గుర్తించింది, వీటిలో ఉద్యోగ్ భవన్ వాణిజ్య భవన్‌లోని ప్రధాన డిపార్ట్‌మెంట్ ప్రాంగణాలు దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న డీపీఐఐటీ కింద 19 సంస్థలు ఉన్నాయి. డీఏఆర్పీజీ గుర్తించిన మొత్తం 11 పారామీటర్‌లను డిపార్ట్‌మెంట్ క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తుంది. న్యూఢిల్లీలోని ఉద్యోగ్ భవన్‌లో ప్రత్యేక ప్రచారం కార్యకలాపాల మొత్తం సమన్వయం కోసం శాఖ నోడల్ అధికారి ఆధ్వర్యంలో సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది. సమన్వయాన్ని సులభతరం చేయడానికి, డిపార్ట్‌మెంట్ ప్రత్యేక పోర్టల్‌ను రూపొందించింది, ఇక్కడ సంస్థలు ప్రచారంలో సాధించిన పురోగతిని అప్‌లోడ్ చేస్తాయి. అదేవిధంగా ఉద్యోగ్ భవన్, వాణిజ్య భవన్‌లలో పరిశుభ్రత కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు స్వచ్ఛతా కమిటీని ఏర్పాటు చేశారు.

సన్నాహక దశలో, శాఖ సుమారు 5.42 లక్షల భౌతిక ఫైళ్లను 46,616 ఫైళ్లను సమీక్ష కోసం గుర్తించారు. వీటిలో ఇప్పటికే 73,389 ఫిజికల్ ఫైల్స్ తొలగించబడ్డాయి. 1096 ఈ-ఫైళ్లు మూసివేయబడ్డాయి.

సెంట్రల్ పేపర్ పల్ప్ రీసెర్చ్ ఆర్గనైజేషన్, షహరాన్‌పూర్, సాల్ట్ కమీషనర్ ఆర్గనైజేషన్, జైపూర్ (జూప్ట్రనీబినీబ)

ప్రజా ఫిర్యాదులు, పార్లమెంటు హామీ, ఐఎంసీ సూచనలు, ఎంపీఎస్ నుండి సూచనలు మొదలైన వాటికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న సూచనలను కూడా డిపార్ట్‌మెంట్ గుర్తించింది ఈ సూచనలు కూడా రోజువారీ ప్రాతిపదికన పరిష్కరించేందుకు పర్యవేక్షించబడుతున్నాయి. నియమాలు/ప్రక్రియ సరళీకరణ ప్రాంతంలో, డిపార్ట్‌మెంట్ ప్రత్యేక ప్రచారం 1.0లో 134 నియమాలు/ప్రక్రియను సులభతరం చేసింది ఇప్పుడు ప్రచారం 2.0 కోసం 6 నియమాలు/ప్రక్రియలను గుర్తించింది. సీఐఎం ఎంఓఎస్ ద్వారా ప్రచారం పురోగతిని పర్యవేక్షించడం ప్రచారానికి ఊతం ఇస్తుంది. సెక్రటరీ, డీపీఐఐటీ కూడా ప్రతి వారం సీనియర్ అధికారుల సమావేశంలో దీనిని పర్యవేక్షిస్తారు. దేశవ్యాప్తంగా మొత్తం 75 ప్రచార స్థలాలను పరిశీలించి నివేదికలు సమర్పించేందుకు 49 మంది అధికారులను డిపార్ట్‌మెంట్ నియమించింది. డిపార్ట్‌మెంట్ దాని సంస్థలు ప్రచారం పురోగతిపై ట్వీట్‌లను పంపుతాయి.

## జనసేన వైపు ఆ నేతల చూపు- ఇతర పార్టీల అసంతృప్తుల్లో పెరుగుతున్న ఆశలు

అమరావతి: అక్టోబర్ 28: విశాఖ ఘటనల నేపథ్యంలో జనసేన పార్టీ క్రేజ్ రాష్ట్ర రాజకీయాల్లో అమాంతంగా పెరిగింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆ పార్టీ నేతలు, కార్యకర్తలపై వైసీపీ సర్కార్ ప్రయోగించిన నిర్భంధాన్ని నిరసిస్తూ అన్ని ప్రతిపక్ష పార్టీలు ఆ పార్టీకి మద్దతుగా నిలిచాయి. ఇక నుండి రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులు చోటు చేసుకుంటాయని పవన్ కల్యాణ్ స్వయంగా ప్రకటించాడు. ఆ వెంటనే ప్రతిపక్ష నేత. చంద్రబాబు నాయుడు వచ్చి పవన్ కల్యాణ్‌కు సంఘీభావం ప్రకటించారు. ప్రతిపక్షాలన్నీ కలిసి పనిచేయాలని పవన్,చంద్రబాబు కలిసి ప్రకటన చేశారు. ముందుగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఒక కూటమిగా మారి పోరాటాం చేద్దామని ప్రకటించారు. వీరికి తోడుగా సి?పీఐ రాష్ట్ర కమిటీ కార్యదర్శి రామకృష్ణ కూడా ముందుకు వచ్చారు. త్వరలో హైదరాబాద్‌లో కలిసివచ్చే అన్ని పార్టీలతో కలిపి మీటింగ్ జరపబోతున్నారు. అయితే ఈ పరిణామాల నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో 2014 మాదిరి ఓ మహా కూటమి ఏర్పడుతుందనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ కూటమిలో ఈసారి జనసేన్‌కు తగినన్ని సీట్లు లభించవచ్చుననే చర్చ జరుగుతోంది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీల్లో ఉన్న అసంతృప్త నేతలు, సీట్లు దక్కవు అనకున్న నేతలు ఇప్పుడు జనసేన వైపు చూస్తున్నారు. ప్రజా పోరాటాల ద్వారా జనసేన ఇటీవల కాలంలో తన పరపతిని బాగా పెంచుకుంది. కౌలు రైతు భరోసా యాత్ర పార్టీకి మంచి ప్రతిష్టను తెచ్చింది. పవన్ కల్యాణ్ స్వయంగా పర్యవేక్షిస్తూ పార్టీని సంస్థాగతంగా కూడా పటిష్ఠం చేస్తున్నారు. దీంతో గత ఎన్నికలతో పోల్చితే ఈసారి జనసేన ఓటు బ్యాంక్ బాగా పెరిగింది. కానీ పవన్ కల్యాణ్ మాటల్లోనే తమకు పోరాట బలం ఉంది, వాదనా పటిమ ఉన్నప్పటికీ ఎన్నికల టైమ్‌లో బూత్‌ల వద్ద నిలబడి ఓట్లు వేయించే శక్తి రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా లేదన్నారు. ఈ మాట ద్వారా పవన్ కల్యాణ్ ఇతర పార్టీలతో పొత్తులు ఉంటాయని చెబుతూనే?ఇతర పార్టీల నుంచి సమర్థులైన నేతలకు కూడా ఆహ్వానం పలుకుతున్నట్లు పరోక్ష సంకేతాలిచ్చారు.

### జనసేన వైపు టీడీపీ నేతల చూపు

మహాకూటమి ఏర్పడితే అందులోని అన్ని పార్టీలకీ విజయవకాశాలు ఎక్కువగా ఉంటాయని భావిస్తున్న నేతలు, తమకు తమ పార్టీలో టిక్కెట్ దొరకకుంటే జనసేన వైపు వెళ్లిపోదామని చూస్తున్నారు. టీడీపీలో ఇప్పటికే దాదాపు అన్ని నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జ్‌లను నియమించారు. ఆ ఇన్‌ఛార్జ్‌తో మిగిలిన నేతలంతా సమన్వయం చేసుకోవాలని ఆ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు సమీక్షలు సందర్భంగా ఆదేశిస్తున్నారు. ఆ ఆదేశాలు పాటించని నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇప్పటికే తమకంటూ ఆ నియోజకవర్గంలో కేడర్‌ను తయారు చేసుకొని కొంత బలాన్ని ఏర్పాటు చేసుకొన్న నేతలకు ఈ పరిస్థితి ఉక్కిరిబిక్కిరిగా ఉంది. దీంతో వారు మరో అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. వారికి జనసేన మంచి అవకాశంలా కనిపిస్తోంది. కుదిరితే వచ్చే ఎన్నికల్లోనే సీటు తెచ్చుకోవచ్చు. లేని పక్షంలో హామీ తీసుకొని ఎమ్మెల్సీ అయిపోవచ్చు. అదీ కాకుంటే నామినేటేడ్ పదవి తీసుకోవచ్చనే అంచనాలతో వీరంతా జనసేన వైపు చూస్తున్నారు.

### ఆశలు పెంచుకుంటున్న అసంతృప్త నేతలు

ఒక్క టిడిపిలోనే కాక వైసీపీలో ఉన్న అసంతృప్త నేతలు కూడా జనసేన వైపు చూస్తున్నారు. వైసీపీలో ఈసారి చాలామంది సీనియర్లను టిక్కెట్లు ఇవ్వకుండా పక్కనపెడతారనే ప్రచారం జరుగుతోంది. వీరందరికీ తమ నియోజకవర్గాల్లో వ్యక్తిగతంగా మంచి పట్టునే ఉంది. దీనికితోడు జనసేన బలం, మహాకూటమి బలం చేకూరితే సునాయాసంగా గెలిచిపోతామనే ధీమాలో వీరు ఉన్నారు. వీరంతా టీడీపీ కన్నా జనసేన అయితనే బెటరనే భావనలో ఉన్నారు. ఇప్పటికే ఒంగోలు నుండి బాలినేని వాసు, నెల్లూరు జిల్లా నుండి ఆనం రామనారాయణరెడ్డితోపాటు మరికొంతమంది వైసీపీ నేతలు పవన్ కల్యాణ్‌తో టచ్‌లో ఉన్నట్లు సమాచారం. వీరంతా జనసేనపై భారీ స్థాయిలో ఆశలు పెట్టుకున్నారు.

### మంత్రి పదవులే లక్ష్యంగా చేరికలు

అటు టీడీపీలోనూ, ఇటు వైసీపీలోనూ ఉన్న పలుకుబడి కల్గిన నేతలు, మంత్రి పదవులు ఆశిస్తున్న నేతలు వారికి ఆయా పార్టీల్లో టిక్కెట్‌కు వచ్చిన సమస్య ఏమీ లేకున్నా మంత్రి పదవిపై ఆశతో జనసేనలో చేరాలని భావిస్తున్నారు. వీరంతా వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. అసలు మహా కూటమి ఎన్నికల్లో గెలుస్తుందా లేదా, గెలిస్తే జనసేనకు ఎన్ని మంత్రి పదవులు వస్తాయి, అందులో తమకు అవకాశం ఉంటుందా లేదా అనే బేరీజు వేసుకుంటున్నారు. టీడీపీలోనో, వైసీపీలోనో ఎమ్మెల్యేగా గెలిచినా తమకు మంత్రి పదవి రాదని తెలిసినవారు జనసేనవైపు చూస్తున్నారు. మంత్రి పదవికి హామీ ఇస్తేనే జనసేనలో చేరాలనే భావనతో ఉన్నారు. అయితే జనసేనకు ఇప్పటికే సంస్థాగతంగా నేతలు ఉన్నారు. యువ నేతలు, జన సైనికులు, వీర మహిళలు కష్టపడి పని చేస్తున్నారు. వీరిని కాదని వలసలు వచ్చిన వారికి జనసేన టిక్కెట్లు ఇస్తుందా అనేది ఇప్పుడే చెప్పలేని విషయంగా ఉంది.

## పోలీస్ ఓపెన్ హౌస్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్




ఖమ్మం, అక్టోబర్ 28: (నేటినిజం ప్రతినిధి): పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... విధి నిర్వహణలో అమరులైన పోలీసులను స్మరించుకునేందుకు ప్రతియేటా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల వారోత్సవాలు నిర్వహిస్తామని, అందులో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాలలో ఓపెన్ హౌస్ ప్రదర్శనలు ఏర్పాటు చేశారని అన్నారు. పోలీసులు వినియోగించే ఆయుధాలు.. వాటి పనితీరుపై అవగాహన కల్పిస్తూ...నేర దర్యాప్తు విధానం తదితర దృశ్యాలను ప్రజలకు తెలియజేయడానికే విద్యార్థుల సందేహాల్ని పోలీస్ అధికారులు నివృత్తి చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో సుమారు 70 పాఠశాలల నుండి 1000 మందికి పైగా విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని తిలకించారు.

ఓపెన్ హౌస్ కార్యక్రమాలో పోలీసులు వాడే జీఎఫ్ రైఫిల్, .380 రివాల్వర్, ఏకే-47, 9 ఏంఏం గ్లాక్ పిస్టల్., .303 ఎల్ఎంజి(లైట్ మెషిన్ గన్). 7.62 ఏంఏం ఎస్ఎల్ఆర్, ఫెడరల్ గ్యాస్ గన్, వియల్ పిస్టల్,.303 రాయిట్ గన్, 9 ఏంఏం కార్బన్, ఇన్ శాస్ రైఫిల్, ఎంపీ5కె గన్స్, ఎంపి5ఏ3 గన్స్, 51ఏంఏం మోర్టార్, మల్టీ షెల్ లాంచర్, 12 బోర్ పంప్ యాక్షన్ గన్, స్నిపర్ గన్, మెటల్ డిటెక్టర్, డ్రాగన్ లైట్, ర్యాకర్, బాంబు డిస్పోజల్ పరికరాలు, బాంబ్ బ్లాంకెట్, గ్రెనేడ్ హెచ్ఈ 36, గ్యాస్ గ్రెనేడ్, పలు పరికరాలు, వివిధ రైఫిల్స్ఢపిస్టల్, త్రోయింగ్ వెహికల్, బుల్లెట్ ప్రూఫ్ వెహికల్, కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్ సెట్స్, నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్ స్క్వాడ్ బృందాలు, సెల్ ఫోన్ సిగ్నల్స్ ఆపే జామర్, రబ్బర్ బుల్లెట్స్, ట్రాఫిక్ రూల్స్ మరియు చిహ్నాలు, ట్రాఫిక్ పరికరాలు, రోడ్ సేఫ్టీ వాహనాలు, వెహికల్ ఇన్ స్పెక్షన్ మిర్రర్, నైట్ విజన్, డే విజన్ పరికరాలు, బైనాక్యులర్, పోలీస్ కంట్రోల్ రూమ్ లో ఉండే బాడి వోర్న్ కెమెరా, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్, డయల్ -100 ఢ 112 గురించి మరియు అవి పనిచేయు విధానం గురించి విద్యార్థులకు వివరించారు.

కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, ఏసీపీ ప్రసన్న కుమార్, సిఐ సత్యనారాయణ రెడ్డి, ఆర్ఐ లు రవి, శ్రీనివాస్, శ్రీశైలం, పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు భరోసా ఇచ్చి ధైర్యం చెప్పిన ఎర్రబెల్లి ఉషదయాకర్ రావు

### -మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎర్రబెల్లి ఉషదయాకర్ రావు

మహబూబాబాద్, అక్టోబర్ 28:(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన గద్దల కొమురయ్య సోదరుడు గద్దల యాకయ్య, ఉప్పరగూడెం గ్రామ మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ తండ్రి మేకల వెంకటయ్య, పెద్దవంగర గ్రామానికి చెందిన ఉప్పరి సతీష్ తల్లి ఉపేంద్ర మరియు మాజీ వార్డు సభ్యులు చిలుక సోమయ్య కుమారుడు చిలుక రవి ఇటీవల మరణించగా ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి ఉషదయాకర్ రావు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. వారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చి, వారికి ఆర్థిక సహాయం చేశారు. వారితోపాటు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య,పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ రాంచంద్రయ్య శర్మ, టిఆర్ఎస్ నాయకులు శ్రీరాం సుదీర్ , స్థానిక సర్పంచ్ సలీదండి మంజుల,వైస్ ఎంపిపి బొమ్మెరబోయిన కల్పనా, సర్పంచ్లు దుంపల జమున సమ్మయ్య, లక్ష్మి ,గుగులోత్ పటేల్ నాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ముజీబ్, మాజీ ఎంపిపి శంకర్రావు, బానోత్ సోమన్న, కృష్ణమూర్తి , నీలం సోమయ్య, లింగాల రమేష్,బెల్లంకొండ సోమనర్సయ్య, శరబోద్దీన్,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు చిలుక బిక్షపతి, ఉపసర్పంచ్ శ్రీరాం రాము, గ్రామ పార్టీ కార్యదర్శిలు చిలకమర్తి సత్తయ్య,దుంపల సమ్మయ్య, పెద్దవంగర జెడ్పియస్ యస్ విద్య కమిటీ చైర్మన్ సుంకరి అంజయ్య,మాజీ ఎంపిటిసి జలగం బక్కమ్మ, గద్దల ఎల్లయ్య, చింత వెంకటసోములు, చిలుక రజిత, చెరుకు యాకయ్య, కోట అశోక్, చిలుక యాకాసోములు,సోమ సతీష్, ఈదురు వెంకన్న, దుంపల వేణు, కూతురు అనుదీప్, మహంకాల దయాకర్, చెరుకు ప్రవీణ్, చిలుక సిద్దు, చిలుక మహేష్, ధర్మారపు వినయ్,చిలుక నితిన్ తదితరులు పాల్గొన్నారు..





# సొంత జిల్లాకే న్యాయం చేయని సీఎం.. రాష్ట్రానికి ఏం చేస్తాడు? : బీజేపీనేత విష్ణు వర్ధన్ రెడ్డి

అమరావతి: అక్టోబర్ 28:ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకంటే ముందు కడపకు క్షమాపణ చెప్పాలని, సొంత జిల్లాను కూడా విస్మరించాడని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి మండిపడ్డారు. నగరంలోని ఆర్అండ్ బీ అతిథి గృహంలో విష్ణు వర్ధన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం జగన్ రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసాడన్నారు. వరదలు వచ్చి దాదాపుగా ఏడాది అవుతున్న అన్నమయ్య ప్రాజెక్టు వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సుముఖత లేదన్నారు. దున్నపోతు మీద వర్షం పడ్డ చందాన రాష్ట్ర ప్రభుత్వ పరిస్థితి ఉందన్నారు. ఇసుక మాఫియా వల్ల అన్నమయ్య డ్యామ్ తెగిపోయిందని ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా జరిగిందన్నారు. సీఎం జగన్ జిల్లాకే న్యాయం చేయకపోతే రాష్ట్రానికి ఏమి చేస్తాడో అర్థం కావట్లేదు అన్నారు. ఇప్పటికైనా వైసీపీ ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లో కాదు కడపలో కూడా వైసిపికి ఎదురుదెబ్బ తప్పదు అని జోష్యం చెప్పారు. కేంద్ర నిధులను సైతం సీఎం జగన్ పక్క దారి పట్టిస్తున్నారని మండిపడ్డారు.

దాదాపు 66 కార్పొరేషన్ లు పెట్టడం జరిగిందని, బీసీల పక్షపాతి అన్న జగన్ కార్పొరేషన్ లకు నిధులు కేటాయించలేదు అన్నారు. కార్పొరేషన్ చైర్మన్ లు, డైరెక్టర్లు దమ్ముంటే ప్రజల ముందుకు రావాలన్నారు. కార్పొరేషన్ ద్వారా ఎన్ని నిధులు ఇచ్చారో చెప్పాలన్నారు. బీజేపీ, జనసేన విడిపోవాలని కొంత మంది ఏపీలో కోరుకుంటున్నారు అన్నారు. 175 సీట్లు గెలుస్తామని సీఎం జగన్ చెప్తున్నాడు, రానున్న ఎన్నికల్లో వైసీపీ గెలవదని అందరికి తెలుసు అన్నారు. బీజేపీ ప్రజల పక్షాన పోరాడుతుంది, బీజేపీ జనసేన ను విడదేసే అంత సామర్థ్యం ఎవరికి లేదు అన్నారు. తెలంగాణలో కేసీఆర్ కు కోర్టులో చుక్కెదురైంది, ఏపీలో ప్రాంతీయ పార్టీలను రానున్న కాలంలో ప్రజలు నమ్మే పరిస్థితి లేదు అన్నారు. ఏపీ రాజకీయాల్లో బీజేపీ, జనసేన అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఏర్పడింది అన్నారు. రాంగోపాల్ వర్మ ప్రచారం కోసం పరితపించే వ్యక్తి అని, అందుకే సీఎం జగన్ తో 45 నిమిషాలు వర్మ సమావేశం అయ్యారనన్నారు. కుట్ర అనే సినిమా తీస్తున్నట్లు వర్మ ట్వీట్ చేశారని, వర్మ తీసిన సినిమాలు ప్రజలు చూసే స్థితిలో ప్రజలు లేరన్నారు.

# యాదాద్రిలో తడిబట్టలతో బండి ప్రమాణం



యాదాద్రి , అక్టోబర్ 28:స్వామిజీలతో కలిసి తమ ఎమ్మెల్యేలను కొనేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని టీ-ఆర్ఎస్ నేతలు చేస్తోన్న ఆరోపణలపై టీబీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సవాల్ చేసిన విషయం విదితమే.. ఇదంతా వాస్తవం కాదని యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి పాదాల చెంత ప్రమాణం చేస్తానని అన్నారు. ఇందులో భాగంగా ఈరోజు బండి సంజయ్ యాదాద్రికి చేరుకున్నారు. నరసింహ స్వామి సన్నిదిలో బండి సంజయ్ ప్రమాణం చేస్తూ.. దమ్ముంటే టీఆర్ఎస్ అధినేత యాదాద్రి నరసింహుడి ఆలయానికి వచ్చి నాతో కలిసి ప్రమాణం చేయాలి. ఫామ్ హౌస్ డీల్ తమది కాదని చెప్పేందుకే ప్రమాణం చేసేందుకు ఇక్కడికి వచ్చా. భారతీయ జనతా పార్టీ నాయకుల మీద వస్తున్న ఆరోపణలు సరికాదు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బీజేపీలో చేర్చుకోవడానికి బేరసారాలు నడిపారని చెప్పి తప్పుడు ఆరోపణలను టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గానీ, టీఆర్ఎస్ నేతలు చేయడం జరుగుతుంది. ఈ విషయంలో బీజేపీకి గానీ, బీజేపీ నేతలకు గానీ ఎలాంటి సంబంధం లేదు, అటువంటి ఆలోచన కూడా బీజేపీకి లేదు. ఈ మేరకు నిన్న నేను సవాల్ విసరడం జరిగింది. మా ఇలవేల్పు అయిన లక్ష్మీనరసింహ స్వామి పాదాల వద్ద నేను తడిబట్టలతో ఉండి.. ఎమ్మెల్యేల కొనుగోలు విషయంలో బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని, అవన్నీ తప్పుడు ఆరోపణలు అని ప్రమాణం చేస్తున్నా అని బండి సంజయ్ అన్నారు.

# మంత్రి గంగుల కమలాకర్ కారులో పోలీసుల సోదాలు..



హైదరాబాద్, అక్టోబర్ 28:మునుగోడులో పోలీసులు సోదాలు ముమ్మరం చేశారు. మునుగోడు వైపు వెళుతున్న ఏ వాహనాన్ని వదలకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారు. మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ అని తేడా లేకుండా రాష్ట్ర పోలీస్ బలగాలతోపాటు, కేంద్ర బలగాలు సైతం తనిఖీలు చేపడుతున్నారు. ఇందులోభాగంగానే మునుగోడు ఉప ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న మంత్రి గంగుల కమలాకర్ వాహనాన్ని చౌటుప్పల్ వద్ద, సంస్థాన్ నారాయణపురం వద్ద రెండు చోట్ల సాధారణ తనిఖీల్లో భాగంగా పోలీసులు, కేంద్ర బలగాలు చెక్ చేశారు. తనిఖీల సమయంలో పోలీసులకు పూర్తిగా మంత్రి గంగుల కమలాకర్ సహకరించారు. కారులోని అన్ని బ్యాగులను మంత్రి వ్యక్తిగత సిబ్బందితో తెరిపించి తనిఖీ చేసిన అనంతరం సహకరించిన మంత్రికి పోలీసులు ధన్యవాదాలు తెలియజేశారు.

# 'చింతన్ శివిర్' సదస్సులో కేంద్ర హోంమంత్రి ప్రసంగం



'చింతన్ శివిర్' పేరిట హర్యానాలోని సూరజ్కుండ్లో జరిగే రెండు రోజుల మేధోమధన శిబిరంలో భాగంగా ఈ రోజు నిర్వహించిన తొలి రోజు కార్యక్రమంలో కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా ప్రసంగించారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆయా రాష్ట్రాల హోం మంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలనా సారథులు ఈ చింతన్ శివిర్లో పాల్గొంటున్నారు.

ఈ సందర్భంగా అమిత్ షా ప్రసంగిస్తూ...మూకుమ్మడిగా పెరిగే సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వ్యాప్తి, సీమాంతర ఉగ్రవాదం వంటి సవాళ్లను, సమస్యలను ఎదుర్కొనేందుకు వీలుగా ఒక ఉమ్మడి వేదికను అందించేందుకు ఈ చింతన్ శివిర్ను నిర్వహిస్తున్నామని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని స్ఫూర్తిగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టామని పేర్కొన్నారు. నేడు నేరాల స్వభావాలు తీవ్రంగా మారుతున్నాయని, అవి ఎల్లలు లేనివిగా తయారయ్యాయని అందుకే ఈ సవాళ్లపై అన్ని రాష్ట్రాలు ఉమ్మడి వ్యూహంతో పోరాడాల్సి ఉందని ఆయన అన్నారు. ఈ ఉమ్మడి వ్యూహాన్ని రూపొందించడానికి, అమలు చేయడానికి, 'సహకార సమాఖ్య', 'పరిపూర్ణ ప్రభుత్వం' 'టీమ్ ఇండియా' విధాన స్ఫూర్తితో, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. ఆంగ్లంలో ''సి'' అనే అక్షరంతో మొదలయ్యే, సహకారం, సమన్వయం, కేంద్ర-రాష్ట్రాల మధ్య సహకారం వంటి అంశాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని అమిత్ షా అన్నారు.

వామపక్ష తీవ్రవాదం ప్రభావిత ప్రాంతాలు, జమ్మూ కాశ్మీర్, ఈశాన్య ప్రాంతాలు ఒకప్పుడు హింసకు, అశాంతికి ఆటపట్టువులుగా ఉండేవని, అవే ప్రాంతాలు ఇప్పుడు క్రమంగా అభివృద్ధికి కేంద్రాలుగా మారుతున్నాయని కేంద్ర హోం మంత్రి అన్నారు. గత ఎనిమిదేళ్లలో ఈశాన్య ప్రాంతంలో భద్రతా పరిస్థితులు గణనీయంగా మెరుగుపడ్డాయని, 2014 నుంచి తిరుగుబాటు ఘటనలు 74 శాతం, భద్రతా బలగాల్లో మృతులు, క్షతగాత్రుల సంఖ్య 60 శాతం, పౌరుల మరణాల్లో 90 శాతం తగ్గుదల నమోదవుతూ వస్తోందని అన్నారు. ఇది కాకుండా, జాతీయ త్రిపుర విమోచన ఫ్రంట్ (ఎన్.ఎల్.ఎఫ్.టి.), బోడో, బ్రూ, కార్బీ అంగ్లాంగ్ వంటి సంస్థల తీవ్రవాదులతో సహా 9,000 మందికి పైగా ఉగ్రవాదుల లొంగుబాటుపై ఒప్పందాలను కుదుర్చుకోవడం ద్వారా ఈ ప్రాంతంలో శాశ్వత శాంతిని నెలకొల్పడానికి ఎన్నో ప్రయత్నాలు జరిగాయన్నారు. ఈశాన్య ప్రాంతంలో చేపట్టిన శాంతి పునరుద్ధరణ ప్రక్రియ కారణంగా 60 శాతానికి పైగా ఈశాన్య ప్రాంతాల్లో సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని (ఎ.ఎఫ్.ఎస్.పి.ఎ.ని) ఉపసంహరించుకున్నట్టు ఆయన చెప్పారు. వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితి మెరుగుపడినట్టు ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. ఈ ప్రాంతాల్లో హింసాత్మక సంఘటనలు 77 శాతం వరకూ తగ్గాయని, హింసాత్మక ఘటనల్లో మరణాలు 85 శాతానికి పైగా తగ్గాయని ఆయన చెప్పారు. 2019వ సంవత్సరం ఆగస్టు 5న జమ్మూ కాశ్మీర్లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత, అక్కడ శాంతి, పురోగతికి కొత్తశకం ప్రారంభమైందన్నారు. 2019 ఆగస్టు5వ తేదీకి మునుపు, 37 నెలలతో పోలిస్తే 2019 ఆగస్టు 5 తర్వాత 37 నెలల కాలంలో ఉగ్రవాద ఘటనలు 34 శాతం, భద్రతా దళాల మరణాలు 54 శాతం తగ్గాయని అన్నారు. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించరాదన్న విధానాన్ని ప్రధాని నరేంద్ర మోదీ అనుసరించారని, ఉగ్రవాదంపై నిర్ణయాత్మక విజయం సాధించడానికి జాతీయ దర్యాప్తు సంస్థను (ఎన్.ఐ.ఎ.ని) ఇతర ఏజెన్సీలను బలోపేతం చేస్తున్నారని చెప్పారు. 2024కి లోగా అన్ని రాష్ట్రాల్లో ఎన్.ఐ.ఎ. శాఖలను ఏర్పాటు చేయడం ద్వారా ఉగ్రవాద వ్యతిరేక వ్యవస్థను నిర్మించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కేంద్రమంత్రి తెలియజేశారు. ఉగ్రవాదంపై పోరులో నిర్ణయాత్మక విజయం సాధించేందుకు, చట్టపరమైన వ్యవస్థను మరింత పటిష్టం చేస్తున్నామని, దీని కింద ఎన్.ఐ.ఎ. చట్టాన్ని, చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టాన్ని, (యు.ఎ.పి.ఎ.ని) సవరించడం ద్వారా వ్యక్తిగత ఉగ్రవాదులను ప్రకటించే నిబంధనను రూపొందించామని చెప్పారు. ఎన్.ఐ.ఎ.కి అదనపు ప్రాదేశిక అధికార పరిధిని ఇచ్చామని, దీనితో పాటుగా ఉగ్రవాదానికి సంబంధించిన/ఉగ్రవాదం ద్వారా సంపాదించిన ఆస్తులను జప్తు చేసే హక్కు కూడా ఎన్.ఐ.ఎ.కి దఖలుపరిచామని ఆయన తెలిపారు. 2024వ సంవత్సరం నాటికి దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఎన్.ఐ.ఎ. శాఖలను ఏర్పాటు చేయాలన్నది లక్ష్యమని అమిత్ షా అన్నారు. కేంద్రం, రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, సమన్వయం కారణంగా,. దేశంలోని సెక్యూరిటీ హాట్స్పాట్లుగా పేరు పొందిన పలు ప్రాంతాలు నేడు దేశ వ్యతిరేక కార్యకలాపాల నుంచి దాదాపు విముక్తి పొందాయన్నారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా భారత ప్రభుత్వం అనుసరిస్తున్న జీరో టాలరెన్స్ విధానం మంచి ఫలితాలను ఇస్తోందని, గత ఎనిమిదేళ్లలో 3,000 కేసులు నమోదయ్యాయని, రూ. 20,0000 కోట్లకుపైగా ఖరీదు చేసే మాదద్రవ్యాలు స్వాధీనమయ్యాయని చెప్పారు.

సైబర్ నేరాలు నేడు దేశానికి, ప్రపంచానికి పెద్ద ముప్పుగా పరిణమించాయని, ఈ సమస్యపై పోరాడేందుకు కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంసిద్ధంగా ఉందని అమిత్ షా స్పష్టంచేశారు. నేర శిక్షా స్మృతి (సి.ఆర్.పి.సి.), భారతీయ శిక్షా స్మృతి (ఐ.పి.సి.), విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్.సి.ఆర్.ఎ.) వంటి శాసనాల్లో సంస్కరణలపై హోం మంత్రిత్వ శాఖ నిరంతరం కృషి చేస్తోందని, సవరించిన వాటి బ్లూప్రింట్లను త్వరలోనే పార్లమెంటులో ప్రవేశపెడతామని ఆయన చెప్పారు. నేర నిర్ధారణ ప్రక్రియ రేటును పెంచడానికి ఫోరెన్సిక్ సైన్స్ పరిజ్ఞానాన్ని రాష్ట్రాలన్నీ గరిష్టస్థాయిలో వినియోగించుకోవాలని, జాతీయ ఫోరెన్సింగ్ సైన్స్ విశ్వవిద్యాలయాన్ని (ఎన్.ఎఫ్.ఎస్.యు.ని) ఏర్పాటు ద్వారా కేంద్ర ప్రభుత్వం సాధ్యమైన మేర సహాయాన్ని అందించిందని అమిత్ షా చెప్పారు. సరిహద్దు భద్రత, తీరప్రాంత భద్రత పటిష్టంగా అమలయ్యేలా చూసేందుకు కేంద్ర ఏజెన్సీలతో, భద్రతా దళాలతో మరింత సమన్వయం కోసం సరిహద్దు రాష్ట్రాలు కృషి చేయడం ఎంతో ముఖ్యమని అన్నారు. విపత్తు నిర్వహణలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రభుత్వం కూడా అనేక కార్యక్రమాలు చేపట్టిందని, ఈ కార్యక్రమాల అమలు ప్రక్రియను వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని రాష్ట్రాల ముఖ్యమంత్రులందరినీ అభ్యర్థించినట్లు అమిత్ షా తెలిపారు.

దేశం ముందున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు అంతర్గత భద్రతకు సంబంధించి అందుబాటులో ఉన్న అన్ని వనరులను సక్రమంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. దీని కోసం వనరుల గరిష్టస్థాయి వినియోగం, హేతుబద్ధ వినియోగం, వనరుల ఏకీకరణ జరగాలని, ఇది రాష్ట్రాల మధ్య సమన్వయాన్ని మరింత మెరుగుపరుస్తుందని అన్నారు. "ఒకే సమాచారం, ఒక ప్రవేశం" అనే సూత్రంపై ప్రభుత్వం పనిచేస్తోందని, దీని కింద ఉగ్రవాద కేసులకు సంబంధించిన జాతీయ డేటాబేస్ ఎన్.ఐ.ఎ.కి అందించామని, జాతీయ మాదక ద్రవ్యాల నియంత్రణ బోర్డుకు (ఎన్.సి.బి.కి) మాదకద్రవ్యాల కేసులకు సంబంధించిన జాతీయ స్థాయి సమాచార వ్యవస్థ (డేటాబేస్) అందుబాటులో ఉందని, ఆర్థిక నేరాలకు సంబంధించిన డేటాబేస్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్కు (ఇ.డి.కి) అందుబాటులో ఉందని, ఆయన చెప్పారు. వేలిముద్రల సమాచార వ్యవస్థను (నేషనల్ ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం-ఎన్.ఎ.ఎఫ్.ఐ.ఎస్.)ను, లైంగిక నేరస్తుల డేటాబేస్ (ఎన్.డి.ఎస్.ఒ.)ను ఏర్పాటు చేసే బాధ్యతను జాతీయ నేర రికార్డుల మండలికి (ఎన్.సి.ఆర్.బి.కి) అప్పగించినట్టు చెప్పారు. నియంత్రణాపూర్వక సంస్కరణల ప్రకారం, ఇండియన్ సైబర్ నేరాల సమన్వయ కేంద్రాన్ని, సైబర్ క్రైమ్ పోర్టల్ను, నాట్గ్రిడ్ను అనుసంధానించే వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రైవేట్ భద్రతా ఏజెన్సీ లైసెన్సింగ్ పోర్టల్ కూడా ఏర్పాటైందని, విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్.సి.ఆర్.ఎ.)లో సంస్కరణలు జరిగాయని చెప్పారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలు, మతమార్పిడి పోకడలు, అభివృద్ధి ప్రాజెక్టులకు రాజకీయ వ్యతిరేకత, లేదా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రచారం చేయడం వంటి కార్యకలాపాలకు పాల్పడే కొన్ని సంస్థలపై ఎఫ్.సి.ఆర్.ఎ. సంస్కరణల కింద చర్యలు తీసుకోవడం ప్రారంభించామని చెప్పారు. విదేశీ నిధుల దుర్వినియోగాన్ని నిరోధించడానికి వీలుగా 2020లో చేసిన చట్ట సవరణ ప్రకారం సమర్థవంతమైన పర్యవేక్షణ సాధ్యమైందని కేంద్రమంత్రి అన్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం మూడు ప్రధాన సవాళ్లపై కాలానుగుణమైన వ్యూహంతో పని చేస్తోందని అమిత్ షా అన్నారు. మొదట, ఆరోగ్య సేవల కోసం సంపూర్ణ ప్రణాళిక చేపట్టామని. ఈ ప్రణాళిక కింద ఆయుష్మాన్ కేంద్ర సాయుధ పోలీసుఫోర్స్ (సి.ఎ.పి.ఎఫ్.) పథకం ప్రారంభమైందని, ఈ పథకం కింద సుమారు 35 లక్షల ఆరోగ్య కార్డులు పంపిణీ జరిగిందని, సుమారు రూ. 20 కోట్ల మేర పంపిణీ జరిగిందని అన్నారు. రెండవ కార్యక్రమంగా, గృహ నిర్మాణంలో సంతృప్త స్థాయి నిష్పత్తిని పెంచేందుకు చర్యలు తీసుకున్నారని చెప్పారు. 2014వ సంవత్సరంలో ఆవాస సంతృప్తి స్థాయి దాదాపు 37 శాతం ఉండగా, ప్రస్తుతం అది 48 శాతానికి పెరిగిందన్నారు. ఇది కాకుండా, కేంద్ర సాయుధ పోలీసు బలగాలకు సంబంధించిన అంఖఈబ వ-ంలిజీబ వెబ్ పోర్టల్ను రూపొందించడంతో, ఈ స్థాయిని 60 శాతానికి పెంచాలన్నది లక్ష్యంగా నిర్దేశించుకున్నట్టు ఆయన చెప్పారు. మూడవ కార్యక్రమంగా, పోలీసింగ్ వయస్సును చేపట్టారు, దీని కింద 100 రోజుల సెలవు ఇవ్వడం, పదవీ విరమణ వయస్సును 57నుంచి 60 సంవత్సరాలకు పెంచడం, 64,640 మంది అభ్యర్థుల నియామకం చేపట్టినట్టు తెలిపారు. పోలీసింగ్లో మనం ప్రాంతీయ దృక్పథం నుంచి సైద్ధాంతిక విధానం వైపు వెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు.

దేశాభివృద్ధికి, స్థిరత్వానికి, సుపరిపాలనకు అంతర్గత భద్రత చాలా ముఖ్యమని, అంతర్గత భద్రత రక్షణ మనందరి ఉమ్మడి బాధ్యత అని అమిత్ షా అన్నారు. దేశ నిర్మాణంలో కేంద్రానికి, రాష్ట్రాలకు సమాన బాధ్యత ఉందన్నారు. అన్ని సంస్థల మధ్య సన్నిహిత సహకారం ఉన్నప్పుడే దేశం పురోగమిస్తుందని చెప్పారు. 75 వత్సరాల స్వాతంత్ర్య వేడకలు జరుపుకుంటున్న ప్రస్తుత అమృత కాలంలో సహకార సమాఖ్య స్ఫూర్తి మనలను నడిపించే చోదక శక్తి కావాలని కేంద్ర హోం మంత్రి అన్నారు. దేశంలో ప్రాంతీయ సహకారాన్ని మరింతగా విస్తరింపజేసేందుకు ఈ చింతన్ శివిర్ మరింతగా దోహదపడుతుందన్న ఆత్మవిశ్వాసాన్ని అమిత్ షా వ్యక్తం చేశారు.

# కేంద్ర ప్రభుత్వం చొరవతో అభివృద్ధికి కేంద్ర బిందువులుగా మారుమూల గ్రామాలు - కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ, అక్టోబర్ 28: కేంద్ర ప్రభుత్వం చొరవతో దేశ వ్యాప్తంగా ఉన్న మారుమూల గ్రామాలు, అభివృద్ధికి కేంద్రబిందువులుగా మారుతున్నాయని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ తెలిపారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సాన్సద్ ఆదర్శ గ్రామ యోజన పథకం అనేక గ్రామాల రూపురేఖలు మార్చిందని, ఇందులో భాగంగానే తాను దత్తత తీసుకున్న పెదమైన వాని లంక (పి.ఎం.లంక) గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న ఆమె, స్వీయదత్తత గ్రామమైన నర్సాపురం మండలంలోని పి.ఎం.లంక, మరియు వీరవాసరం మండలంలోని మత్స్యపురి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.

తొలుత వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామంలో ఎంపి లాడ్స్ రు.1.25 కోట్లు వ్యయంతో నిర్మించిన రాపిడ్ శాండ్ ఫిల్టర్ కేంద్రాన్ని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం నీటి శుద్ధి కేంద్రం పనితీరును పరిశీలించారు. ఆ తర్వాత ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించిన అనంతరం అదే ప్రాంగణంలో వున్న మంచినీటి చెరువును సందర్శించి, కొబ్బరి మొక్కని నాటారు. ఈ నీటి శుద్ధి కేంద్రం ద్వారా వీరవాసరం మండలం మత్స్యపురి, గొడివారి ఆదిఆంధ్ర పేట గ్రామాలలోని 1,110 కుటుంబాలకు శుద్ధిచేసిన త్రాగునీటి సరఫరా కానున్నది. ఈ నిధులను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ ఎంపిలాడ్స్ నుండి సమకూర్చడం జరిగింది. అనంతరం నిర్మలా సీతారామన్ గారి దత్తత గ్రామమైన పెదమైన వానిలంక (పి.ఎం.లంక) గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఢిల్లీ నుంచి పి.ఎం.లంకకు వస్తే సొంత ఇంటికి వచ్చినట్లు ఉంటుందన్న ఆమె, ఈ గ్రామ అభివృద్ధి సంకల్పంలో గ్రామ ప్రజల భాగస్వామ్యం ఎంతో ఉందని తెలిపారు. 2015లో ప్రధానమంత్రి సన్సద్ ఆదర్శ గ్రామయోజన పథకంలో భాగంగా ఈ గ్రామాన్ని దత్తత తీసుకున్న నాటి నుంచి బయో డీ కంపోజింగ్ టాయిలెట్ల నిర్మాణం, ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న గ్రామస్థుల కోసం నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాధారణంగా అన్ని చోట్ల సముద్రపు పోటు ఉత్తరం నుంచి దక్షిణానికి ఉంటే, ఈ గ్రామంలో తూర్పు నుంచి పడమరకు ఉంటుందని, ఈ నేపథ్యంలో గ్రామం సముద్రపు కోతకు గురి కాకుండా నూతన సాంకేతికతతో 15 కోట్ల వ్యయంతో కిలోమీటరు మేర సముద్రపు కోత లేకుండా పైలట్ ప్రాజెక్టు చేపట్టనట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ గ్రామాభివృద్ధి కోసం కావలసిన అన్ని చర్యలు చేపడతామని, ఇందు కోసం రాష్ట్రప్రభుత్వం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి, బి.జె.పి. రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు సహా జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో పట్టుబడిన 2500కిలోల గంజాయిదహనం



ఖమ్మం, అక్టోబర్ 28: (నేటినిజం ప్రతినిధి): వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ నేతృత్వంలో శుక్రవారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు.

ఖమ్మం జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన 2500 కిలోల ఎండు గంజాయిని పోలీస్ ఫైరింగ్ రెంజ్ మంచుకొండ అటవీ ప్రాంతంలో నిర్వీర్యం చేశారు.

మొత్తం 28 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు.

జిల్లాలోని ఠాణాల్లో నిల్వ ఉన్న సరకును కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా డీజీపీ సూచనల మేరకు నిర్వీర్యం చేశామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శభరిష్ ఏసీపీ వెంకటస్వామి, సిఐ తుమ్మ గోపి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వేరు చేసిన ప్లాస్టిక్, తడి,పొడి చెత్త మాత్రమే సేకరించాలి : మున్సిపల్ చైర్ పర్సన్ మమత రెడ్డి



కరీంనగర్, అక్టోబర్ 28 (నేటినిజం ప్రతినిధి): పెద్దపల్లి మున్సిపల్ పాత కార్యాలయంలో శుక్రవారం ఉదయం 5 గంటలకు హాజరు సమయంలో పారిశుధ్య సిబ్బందితో చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి సమావేశమయ్యారు. ఈసందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతిఒక్క సిబ్బంది ఇంట్లో నుండి సేకరించే వ్యర్థాలను తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ కవర్లను వేరు చేసినటువంటి వాటిని మాత్రమే సేకరించాలని ఆదేశించారు. సిబ్బంది పనిలో అప్రమత్తంగా ఉండాలని బూట్లు, చేతికి గ్లౌజులు తప్పకుండా ధరించాలని సూచించారు. సిబ్బందికి కావాల్సిన పనిముట్లు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. మహిళలు ప్రతిరోజు తమ ఇండ్లలో వెళ్లే ప్లాస్టిక్ కవర్లు, చెత్తను వేరు వేరుగా మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని పిలుపునిచ్చారు. కార్మికులు ప్రతి రోజు విధులకు హాజరు కావాలని, కారణం లేకుండా విధులకు గైర్హాజరు అయిన వారిపై చర్యలు తప్పవని అన్నారు. వార్డు కౌన్సిలర్లు, మెప్మా ఆర్పీ సహకారంతో చెత్తపై డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో కమిషనర్ మట్ట శ్రీనివాస రెడ్డి, కౌన్సిలర్ షాహిదా సాబీర్ ఖాన్, మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్, సానిటరీ ఇన్స్పెక్టర్లు కుమారస్వామి, రామ్మోహన్ రెడ్డి, పులిపాక రాజు, బిల్ కలెక్టర్ సతీష్, ఆల్కా జవాన్లు కరుణాకర్, మసీయోద్దిన్, సిబ్బంది పాల్గొన్నారు.

# రంగురంగుల గాజుల్లో బెజవాడ కనకదుర్గమ్మ.. భగినీహస్త భోజనం సందర్భంగా ప్రత్యేక అలంకారం



న్యూఢిల్లీ, అక్టోబర్ 28: రంగురంగుల గాజుల్లో కనకదుర్గమ్మ మెరిసిపోయారు. న్యూఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్ ప్రాంగణంలో కొలువై ఉన్న బెజవాడ కనకదుర్గమ్మను భగినీహస్త భోజనం సందర్భంగా గురువారం ప్రత్యేకంగా అలంకరించారు. సోదర సమానుడైన శ్రీమన్నారాయణుడు సారె పంపినట్టుగా భావిస్తూ భక్తులు అమ్మవారికి గాజులను సమర్పించారు. భక్తులు అందజేసిన తొమ్మిది వందల డజన్ల గాజులను దుర్గమ్మకు అలంకరించారు. మూడు రోజుల పాటు అమ్మవారు గాజుల అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారు.

ఆ తర్వాత ఆ గాజులను భక్తులకు ప్రసాదంగా సమర్పిస్తామని అమ్మవారి పూజారి సాయిబాబా వివరించారు. భక్తులు సమర్పించిన గాజులతో ప్రతి ఏడాది ఇలా దుర్గమ్మను అలంకరిస్తామని ఆయన తెలిపారు. కార్తీక శుద్ధ విదియ, అంటే దీపావళి వెళ్లిన రెండవరోజును భగినీహస్త భోజన పండుగ జరుపుకుంటారు. అన్నదమ్ములు అక్కచెల్లెళ్ల ఇళ్లకు వెళ్లి వారి చేతివంట తిని వారితో తిలకం దిద్దించుకుంటారు. ఈ పండుగకు సంబంధించి అనేక పురాణ గాథలు ప్రచారంలో ఉన్నాయి. సోదరుని క్షేమానికి సంబంధించిన ఈ పండుగను ఉత్తర భారతదేశంలో భాయ్ ధూజ్ పేరుతో ఎంతో ఘనంగా జరుపుకుంటారు.

# రోడ్డు ప్రమాదంలో తల్లీకూతుళ్ల దుర్మరణం

మహబూబ్నగర్, అక్టోబర్ 28 రోడ్డు ప్రమాదంలో తల్లీకూతుళు మృతి చెందిన ఘటన జోగులాంబ జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని ఇటిక్యాల మండలం కోదండా పూర్ ధర్మవరం జాతీయ రహదారి 44 పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తల్లి లక్ష్మి, కూతురు శ్రీలత అక్కడికక్కడే మృతి చెందగా తండ్రి ప్రకాశ్, కూతురు తీవ్రంగా గాయపడ్డారు. ఆగి ఉన్న డీసీఎంను కారు ఢీకొన్నట్లు తెలుస్తోంది. కామారెడ్డి జిల్లా బాన్సువాడకు చెందిన నలుగురు కారులో తిరుపతికి వెళ్తుండగా ఘటన చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. వెంటనే గాయపడ్డ వారిని కర్నూలు ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారుగా ఆలీ ..

అమరావతి: అక్టోబర్ 28:ఏపీ ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారుగా స్టార్ కమెడియన్..వైసీపీ నేత అలీ నియమితులయ్యారు.

ఈ మేరకు ఆయనను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. నియామకానికి సంబంధించిన ఉత్తర్వులను జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీ ముత్యాలరాజు జారీ చేశారు. ఈ పదవిలో అలీ రెండేళ్ల పాటు కొనసాగనున్నారు. ఇతర ప్రభుత్వ సలహాదారుల మాదిరే ఆయనకు కూడా జీత భత్యాలు అందనున్నాయి. మరోవైపు తనను ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారుడిగా నియమించడంపై అలీ సంతోషాన్ని వ్యక్తం చేశారు. దీనిపై తాజాగా అలీ స్పందిస్తూ.. ఈ పదవిని తన కూతురి పెళ్లికి జగన్ ఇచ్చిన బహుమతిగా భావిస్తున్నానని అన్నారు. వైసీపీలో చేరిన తొలిరోజు నుంచే తాను పార్టీ కోసం పని చేస్తున్నానన్నారు. పార్టీలో పదవులను తాను ఏనాడూ ఆశించలేదని చెప్పారు. ఎన్నికల ప్రచారాలలో పాల్గొనడంతో పాటు, పార్టీ అప్పగించిన పనులను నిబద్ధతతో పూర్తి చేశానని? తన సేవలను జగన్ గుర్తించారని చెప్పారు. తనకు సీఎం జగన్ అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేస్తానని అన్నారు.



# కరెంట్ షాక్‌తో ముగ్గురు రైతులు మృతి

అమరావతి: అక్టోబర్ 28:కరెంట్ షాక్ తో ముగ్గురు రైతులు మృతి చెందిన ఘటన ఏపీలోని వైఎస్సార్ కడప జిల్లాలో జరిగింది. జిల్లాలోని చాపాడు మండలం చియ్యపాడు గ్రామానికి చెందిన రైతులు పొలం పనులకు వెళ్లారు. పంట పొలంలో పురుగుల మందు పిచికారి చేస్తుండగా ముగ్గురు రైతులు కరెంట్ షాక్ కు గురై అక్కడిక్కడే మృతి చెందారు. ముందుగా ఒక రైతు పిచికారి చేస్తుండగా అతడికి కరెంట్ షాక్ తగిలింది. అతడిని కాపాడేందుకు వెళ్లిన మరో ఇద్దరికి కూడా షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వివరించారు.

# హరీష్ రావు, కేటీఆర్‌లను కలిసిన పొంగులేటి



ఖమ్మం, అక్టోబర్ 28: (నేటినిజం ప్రతినిధి): తెరాస రాష్ట్ర మంత్రులు హరీష్ రావు, కేటీఆర్‌లను ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రులు హరీష్ రావు, కేటీఆర్లు శీనన్న కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పూలమొక్కను అందజేశారు.

# ఫిబ్రవరిలో గగన్‌యాన్ టెస్ట్‌ఫ్లైట్స్.. మానవ సహిత మిషన్‌కు సన్నాహాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 28: తొలి మానవ సహిత అంతరిక్ష యాత్రకు ఇస్రో వేగంగా అడుగులు వేస్తోంది. వచ్చే ఏడాది ప్రారం భంలో అంతరిక్ష యాత్రకు సంబంధించి టెస్ట్ ఫ్లైట్‌లను ప్రారంభించనుంది. ఈ మేరకు ఇస్రో సీనియర్ అధికారి ఒకరు భవిష్యత్ ప్రణాళిక గురించి తెలిపారు. గగన్‌యాన్ హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ మిషన్‌లో భాగంగా మూడు రోజుల పాటు వ్యోమగాములను కక్ష్యలోకి తీసుకెళ్లే క్రూ మాడ్యూల్‌ను పరీక్షించేందుకు హెవీ లిఫ్ట్ చినూక్ హెలికాప్టర్, సి–17 గ్లోబ్ మాస్టర్ ట్రాన్స్‌పోర్టు ఎయిర్ క్రాఫ్టులను మోహరించాలని అంతరిక్ష సంస్థ భావిస్తోందని ఇస్రో హ్యూమన్ స్పేస్ సెంటర్ డైరెక్టర్ ఉమా మహేశ్వరన్ చెప్పారు.

వచ్చే ఏడాది డిసెంబర్‌లో మానవ రహిత అంతరిక్ష యానా నికి ముందు ఇస్రో కనీసం 17 రకాల పరీక్షలను నిర్వహించనుంది. కొవిడ్ కారణంగా ఈ ప్రాజెక్టులో జాప్యం జరిగిన ప్పటికీ, 2024 చివరి నాటికి భారతీయ వ్యోమగా ములు తమ తొలి అంతరిక్ష ప్రయాణాన్ని చేపట్టే అవకాశం ఉందన్నారు. స్పేస్ క్యాప్సూల్ వెలుపల ఉష్ణోగ్రతలు 2000 డిగ్రీల సెల్సియస్ కు చేరుకునే అవకాశం ఉన్నందున, క్రూ మాడ్యూల్, పర్యా వరణ నియంత్రణ వ్యవస్థ ఏర్పాటు సంక్లిష్ట సవాల్. అంతరిక్ష ప్రయాణానికి నలుగురిని ఎంపిక చేశాం. ఇప్పటికే వారు రష్యాలో శిక్షణ పూర్తి చేసుకున్నారని మహేశ్వరన్ తెలిపారు.

# ప్రసంగం ముగించండి- సొంత పార్టీ మంత్రిపై మండిపడ్డ అమిత్ షా

న్యూఢిల్లీ, అక్టోబర్ 28: కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సొంత పార్టీ మంత్రిపై మండిపడ్డారు. మీ ప్రసంగం ముగించండి అంటూ పలుమార్లు అసహనం వ్యక్తం చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. హర్యానాలోని సూరజ్‌కుండ్‌లో అమిత్ షా అధ్యక్షతన అంతర్గత భద్రతా సమావేశం గురువారం ప్రారంభమైంది. రెండు రోజులపాటు జరిగే చింతన్ శిబిరానికి పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, హోంమంత్రులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా బీజేపీ పాలిత రాష్ట్రమైన హర్యానా హోంమంత్రి అనిల్ విజ్ సుమారు 8 నిమిషాలపాటు మాట్లాడారు. అయితే ఆయనకు కేటాయించిన ఐదు నిమిషాల సమయం ముగియడంతో అమిత్ షా అసహనం వ్యక్తం చేశారు. ప్రసంగాన్ని ముంగించాలంటూ బీజేపీ మంత్రి అనిల్ విజ్‌కు పదే పదే చెప్పారు. 'అనిల్ జీ, క్లుప్తంగా చెప్పాలి. ఇది స్వాగత ప్రసంగం. ఐదు నిమిషాలు కేటాయించారు, కానీ ఇప్పటికే ఎనిమిదిన్నర నిమిషాలు పూర్తయ్యాయి. ఇప్పుడు అందరికీ స్వాగతం పలికి ముగించండి. తద్వారా కార్యక్రమం కొనసాగుతుంది' అని తొలిసారి అన్నారు.కాగా, హర్యానా హోం మంత్రి అనిల్ విజ్ తన స్వాగత ప్రసంగాన్ని కొనసాగించారు. దీంతో అమిత్ షా రెండోసారి జోక్యం చేసుకున్నారు. 'అనిల్ జీ, మీ ప్రసంగాన్ని ముగించండి. సమయం తక్కువగా ఉంది' అని అన్నారు. అయినప్పటికీ బీజేపీ మంత్రి అనిల్ విజ్ తన స్వాగత ప్రసంగాన్ని ముగించలేదు. దీంతో 'ఇక సమావేశాన్ని కొనసాగిద్దాం' అని అమిత్ షా మూడోసారి అన్నారు. నాలుగోసారి మంత్రి అనిల్ విజ్‌పై మరింత అసహనం వ్యక్తం చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# విద్య, జీవనోపాధితో ముడి పెట్టకుండా డిగ్రీ విద్య అందించే విధంగా జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ-2020) రూపకల్పన .. డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 28: విద్య, జీవనోపాధి తో ముడి పెట్టకుండా డిగ్రీ విద్య అందించే విధంగా జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ–2020)కి రూపకల్పన జరిగిందని కేంద్ర శాస్త్ర సాంకేతిక, భూ శాస్త్ర, సిబ్బంది వ్యవహారాలు, ప్రజా ఫిర్యాదులు,పెన్షన్లు, అణుశాస్త్రం, అంతరిక్ష శాఖ సహాయ (స్వతంత్ర బాధ్యత) మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు.

ఉత్తరప్రదేశ్‌లోని మెురాదాబాద్‌లోని ఠాకుర్‌ద్వార్‌లోని కృష్ణ మహావిద్యాలయంలో విద్యార్థులు మరియు యువతను ఉద్దేశించి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ వ్యవసాయ, పాడి ఆధారిత అంకుర సంస్థల స్థాపనకు పచ్చని, సారవంతమైన పశ్చిమ ఉత్తరప్రదేశ్ ప్రాంతంలో అపార అవకాశాలు అన్నారు. భారతదేశంలో యువత, విద్యార్థులకు నూతన ఉపాధి అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో ఎన్ఈపీ–2020 అంకుర సంస్థల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తుందని డాక్టర్ జితేంద్ర సింగ్ వివరించారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సూచనల మేరకు రూపొందిన ఎన్ఈపీ–2020 ప్రపంచ ప్రమాణాల మేరకు భారతదేశ విద్యా విధానాన్ని అభివృద్ధి చేస్తుందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో అమలు జరిగిన అతిపెద్ద సంస్కరణగా ఎన్ఈపీ–2020ని డాక్టర్ జితేంద్ర సింగ్ అభివర్ణించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రగతిశీల నూతన విద్యా విధానం రూపొందిందని అన్నారు. అభివృద్ధి చెందుతున్న భారతదేశం 21వ శతాబ్దపు అవసరాలు, పరిస్థితులకు అనుగుణంగా విద్యా విధానం ఉందని మంత్రి అన్నారు. కేవలం డిగ్రీ పైనే దృష్టి పెట్టకుండా విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉన్న ప్రతిభ, జ్ఞానం, నైపుణ్యం, ప్రతిభను వెలికి తీసే అంశానికి తగిన ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.

విద్యతో డిగ్రీలను ముడి పెట్టడం వల్ల దేశ విద్యా వ్యవస్థ, సమాజం తీవ్రంగా నష్టపోయిందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.ఇంతవరకు అమలు జరిగిన విధానం వల్ల విద్యావంతులైన నిరుద్యోగుల సంఖ్య పెరుగుతోందని అన్నారు. బహుళ ప్రవేశ/నిష్క్రమణ ఎంపికను కలిగి ఉండే ఎన్ఈపీ –2020 విద్యార్థులకు విద్యాపరమైన సౌలభ్యాన్ని అందిస్తుంది. నూతన విద్యా విధానం వల్ల విద్యార్థులు తమ ప్రతిభ, అభిరుచికి అనుగుణంగా వివిధ సమయాల్లో వివిధ ఉపాధి అవకాశాలు పొందే సానుకూల అవకాశం కలిగి ఉంటారని ఆయన అన్నారు.

జీవితంలో విజయం సాధించేందుకు విద్యార్థులు బహుళ నైపుణ్యాలను అలవర్చుకోవాలని డాక్టర్ జితేంద్ర సింగ్ సూచించారు. స్కిల్ ఇండియా మిషన్ విద్యార్థులకు అనేక అవకాశాలను అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. అత్యాధునిక నైపుణ్యాలు కలిగి ఉన్నవారు ప్రపంచంలో అద్భుతాలు చేయగలుగుతారని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. దీనికి అనేక ఉదాహరణలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు.

దేశంలో అభివృద్ధి చెందుతున్న అంకుర (స్టార్టప్) రంగంలో జీవనోపాధి అవకాశాలను అన్వేషించాలని డాక్టర్ జితేంద్ర సింగ్ విద్యార్థులు మరియు యువతను కోరారు. ఈ ఏడాది ఆగస్టులో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఉపాధి కల్పన మరియు ఆర్థిక కార్యకలాపాల కోసం 4,000 కోట్ల రూపాయలను ప్రత్యేక నిధులు కేటాయించిందని మంత్రి వెల్లడించారు. స్టార్ట్–అప్‌లకు అవసరమైన మూలధనాన్ని అందించడానికి మొదటిసారిగా ' యూపీ ఇన్నోవేషన్ ఫండ్ ' ఏర్పాటు అయ్యిందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్టార్ట్–అప్ ఇండియా, స్టాండ్–అప్ ఇండియా అభివృద్ధికి 2015లో పిలుపు ఇచ్చిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతను డాక్టర్ జితేంద్ర సింగ్ కొనియాడారు.ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపు యువతలో స్ఫూర్తి నింపిందని అన్నారు. యువత ముందు రావడంతో దేశంలో అంకుర సంస్థల సంఖ్య భారీగా పెరిగిందని అన్నారు. భారతదేశంలో 2014లో కేవలం 350 స్టార్టప్‌లు మాత్రమే ఉన్నాయని అన్నారు. 2022 నాటికి వీటి సంఖ్య 80,000కి చేరిందని అన్నారు. అంకుర సంస్థల్లో 105 పైగా యునికార్న్ సంస్థలు ఉన్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ వివరించారు.

2023 నాటికి ప్రతి జిల్లాలో కనీసం ఒక ఇంక్యుబేటర్ ఏర్పాటు చేయాలన్న ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం పట్ల డాక్టర్ జితేంద్ర సింగ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 20 జిల్లాల్లో 47 ఇంక్యుబేటర్లు పనిచేస్తున్నాయి. స్టార్టప్‌ల పోటీలో ఉత్తరప్రదేశ్ వేగంగా దూసుకుపోతోందని మంత్రి అన్నారు. ఈ రోజు నాటికి రాష్ట్రంలో 6,500 కంటే ఎక్కువ స్టార్టప్‌లు నమోదు చేసుకున్నాయని ఆయన చెప్పారు. డ్రోన్ టెక్నాలజీని ప్రోత్సహించేందుకు రాష్ట్రంలో రెండు ఎక్సలెన్స్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ఐఐటీ–కాన్పూర్‌లో ఒక ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటవుతుంది.

నోయిడా స్టార్టప్‌లకు అత్యంత ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. నోయిడా తర్వాత ఘజియాబాద్, ఆగ్రా, లక్నో మరియు పూర్వాంచల్ ప్రాంతంలోని గోరఖ్‌పూర్‌లో అంకుర సంస్థలు ఎక్కువగా వస్తున్నాయని వివరించారు. వినూత్న ఆలోచనలు స్టార్టప్‌లను ప్రారంభించేందుకు పశ్చిమ యుపిలోని యువత ముందుకు రావాలని మంత్రి సూచించారు. పచ్చని, సారవంతమైన భూములు కలిగి ఉన్న పశ్చిమ ఉత్తరప్రదేశ్ ప్రాంతంలో వ్యవసాయ, పాడి ఆధారిత స్టార్టప్‌ల స్థాపనకు అనువైన ప్రాంతంగా ఉంటుందని ఆయన అన్నారు. స్టార్టప్‌ల వ్యవస్థ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ అందిస్తుందని డాక్టర్మం జితేంద్ర సింగ్ హామీ ఇచ్చారు.

# 'ఉపొంగు'లేటి అభిమానం



- ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా శీనన్న జన్మదిన వేడుకలు
- రక్తదానం... అన్నదానం... పండ్లు బ్రెడ్లు పంపిణీ
- బైక్ ర్యాలీలు... హెల్త్ క్యాంపులు... శీనన్న పేరుతో ప్రత్యేక పూజలు
- అభిమానం చాటుకున్న ముదిగొండ వాసి
- శీనన్న పేరుతో కోటి శీనన్న పుస్తకం రచన

ఖమ్మం, అక్టోబర్ 28: (నేటినిజం ప్రతినిధి): అభిమానం ఉప్పొంగింది... పొంగులేటి నామస్మరణతో ఊళ్లన్నీ వేడుక చేసుకున్నాయి... రక్తదానం... అన్నదానం... పండ్లు బ్రెడ్లు పంపిణీ... బైక్ ర్యాలీలు... హెల్త్ క్యాంపులు... ప్రత్యేక పూజలు... ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవాన్ని అభిమానులు శుక్రవారం పండుగలా నిర్వహించారు. పుట్టినరోజును పురస్కరించుకుని నగరంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పొంగులేటి అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు సైతం కేక్ లు తీసుకుని క్యాంపు కార్యాలయానికి వచ్చారు. ప్రజానేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయా సంఘాలు, సంస్థల బాధ్యులు కేకు కట్ చేశారు. ముదిగొండ వల్లాపురం గ్రామానికి చెందిన రెడ్డి మళ్ల ప్రభాకర్ రెడ్డి , నాగేంద్రమ్మ దంపతులు శీనన్న పేరుతో శీనన్న కోటి రాశారు. ఈ సందర్భంగా ఆ పుస్తకాలను ప్రదర్శించారు. ఖమ్మం నగరంలోని 27వ డివిజన్ లో కార్పొరేటర్ దొడ్డా నగేష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

నగరంలోని పలు డివిజన్లలో కేక్ కటింగ్ లతో పాటు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఖమ్మం రూరల్ మండలంలో జరిగిన శీనన్న జన్మదిన వేడుకల్లో తెరాస రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య లు అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఏన్కూరులోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వంద బైక్ లతో ర్యాలీ, తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. మధిరలో భారీ కేక్ కట్ చేసి రక్తదానం, కొత్తగూడెంలో పలు సంఘాల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ లను, అన్నదాన కార్యక్రమాలను జరిపారు. సత్తుపల్లి ఎంఆర్ గార్డెన్స్ లో మట్టా దయానంద్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. హెల్త్ క్యాంపు నిర్వహించి ఉచితంగా పరీక్షలను నిర్వహించారు. తిరుమలాయపాలెంలో చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. పాల్వంచ పెద్దమ్మతల్లి ఆలయంలో వూకంటి గోపాలరావు దంపతులు శీనన్న జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కారేపల్లిలో బస్టాండ్ సెంటర్ లో కేక్ కటింగ్ నిర్వహించి స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేపట్టారు. వీటితో పాటు ఇంకా అనేక ప్రాంతాల్లో పొంగులేటి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# మునుగోడు ఫలితంతో బీజేపీకి దిమ్మ తిరగాలి : మంత్రి కొప్పుల



చండూరు, అక్టోబర్ 28: మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీకి దిమ్మ తిరిగేలా ఓటర్లు తగిన తీర్పు ఇవ్వాలని రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు. మునుగోడు ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా చండూరు మండలం బోడంగిపర్తిలో శుక్రవారం పార్టీ ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. నియోజకవర్గంలో నిర్వహించిన ప్రచారానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభించిందన్నారు.

బీజేపీ కుట్రలో భాగంగా వచ్చిన ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని పేర్కొన్నారు. ప్రచార సరళి పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా సంతోషం వ్యక్తం చేశారన్నారు. ప్రతిరోజూ రెండు, మూడుసార్లు మానిటర్ చేశారని వెల్లడించారు. ఈనెల 30న సీఎం కేసీఆర్ బహిరంగ సభకు భారీగా తరలి వచ్చేలా బోడంగిపర్తి, శిర్దేపల్లి, తాస్కానిగూడెం గ్రామాల నాయకులకు సూచించారు.

ఈ సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు గొస్కుల జలంధర్, రాజేశ్, ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, చిట్టిబాబు, ముత్యాల బలరాం రెడ్డి, లింగమూర్తి, సురేందర్ రావు, కట్కూరు సత్తయ్య, మూగల సత్యం, పడిదం వెంకటేశ్, పెద్దూరి భరత్, భాస్కర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా హిందూ ధర్మ ప్రచారం విస్తృతం.. శారదా పీఠం ఆధ్వర్యంలో విశేష సేవా కార్యక్రమాలు



అమరావతి: అక్టోబర్ 28:దేశ వ్యాప్తముగా హిందూ ధర్మ ప్రచారానికి విశాఖ శారదా పీఠం నిరంతరాయముగా కృషి చేస్తుందని విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూప నందేంద్ర సరస్వతి, స్వాత్మానందెంద్ర సరస్వతి మహాస్వామిలు పేర్కొన్నారు. నాగుల చవితి పర్వదినాన జన్మించిన స్వరూపానందను శుక్రవారం అప్పన్న ధర్మకర్తల మండల సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టులు ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు పీఠం ప్రాంగణంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని ముందస్తు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఘనంగా స్వామిని సత్కరించారు. ఈ సందర్భంగా సింహాద్రినాథుడు జ్ఞాపికను శ్రీను బాబు బహుకరించారు.. అనంతరం హిందూ ధర్మ ప్రచారానికి విశాఖ శారదా పీఠాధిపతులు చేస్తున్న కృషిని శ్రీనుబాబు కొనియాడారు.

ఈ సందర్భముగా స్వాములుతో పలు అంశాలు ప్రస్తావించారు.. భవిష్యత్తులో మరిన్ని రాష్ట్రాల్లో పర్యటించి హిందూ ధర్మ ప్రచారాన్ని విస్తృతం చేయనున్నట్లు స్వామిజీలు తెలియజేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో 11 రామాలయాలు నిర్మాణం, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం, ఉచిత వేద విద్య, నిరుపేదలకు అన్నదానం ,వస్త్రధారణ వంటి సేవా కార్యక్రమాలు ముమ్మరం చేసామన్నారు, స్వధర్మ వాహిని ట్రస్టు ద్వారా అన్ని ప్రాంతాల్లోను శారదాపీఠం సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు.. సింహాచలం తో పాటు తెలుగు రాష్ట్రాల్లో అనేక దేవాలయాల అభివృద్ధికి తమ వంతు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు.. ప్రతి ఒక్కరిలోనూ ఆధ్యాత్మిక భక్తి భావం పెంచడమే పీఠం లక్ష్యమని, లోకకళ్యాణార్థం నిరంతరం యజ్ఞ యాగాదులు, హోమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సింహాచలం దేవస్థానానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులను స్వామిలు దృష్టికి శ్రీను బాబు తీసుకెళ్లారు.

# సొంత ఖర్చులతో దుబాయ్ నుండి స్వదేశానికి యువకులను రప్పించిన ..మంత్రి కేటీఆర్



హైదరాబాద్, అక్టోబర్ 28:సోషల్ మీడియాలో చాలా యాక్టీవ్ గా ఉంటారు మంత్రి కేటీఆర్. ఎవరయినా హెల్ప్ అని అడిగితే వెంటనే స్పందిస్తుంటారు. కాగా ఇటీవల నిజామాబాద్ జిల్లాకు చెందిన ఆరుగురు యువకులు దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌లో చిక్కుకున్నారు.వారు తమని స్వదేశానికి రప్పించాలని పదిహేను రోజుల క్రితం మంత్రి కేటీఆర్ కి సోషల్ మీడియా ద్వారా వేడుకున్నారు. దీంతో స్పందించిన మంత్రి.. యువకులను స్వదేశానికి రప్పించేందుకు చొరవ చూపారు. దుబాయ్‌లోని ఇండియన్ కాన్సులేట్ అధికారులతో మాట్లాడి.. తన సొంత ఖర్చుతో ఆ యువకులు స్వదేశానికి వచ్చే ఏర్పాట్లు చేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఆ యువకులను.. బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేష్ నాయక్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి తదితరులు కలుసుకున్నారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం యువకులను ప్రత్యేక వాహనంలో స్వగ్రామానికి పంపించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మంత్రి కేటీఆర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సహాయాలు ఎన్నో చేశారు మంత్రి కేటీఆర్.

# గుజరాత్ ఎన్నికలకు ముందు బీజేపీకి షాక్ : కాంగ్రెస్‌లో చేరిన వాఘేలా కుమారుడు




న్యూఢిల్లీ, అక్టోబర్ 28: గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాషాయ పార్టీకి గట్టిఎదురుదెబ్బ తగిలింది. కీలక నేత ఆ పార్టీ నుంచి వైదొలగి కాంగ్రెస్‌లో చేరారు. గుజరాత్ మాజీ సీఎం శంకర్‌సింగ్ వాఘేలా కుమారుడు మహేంద్రసింగ్ వాఘేలా శుక్రవారం తిరిగి సొంతగూటికి చేరారు. గుజరాత్ పీసీసీ చీఫ్ జగదీష్ ఠాకూర్ మహేంద్రసింగ్ వాఘేలాను పార్టీలోకి ఆహ్వానించారు. 2012లో బయద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన మహేంద్రసింగ్ వాఘేలా 2017 అసెంబ్లీ ఎన్నికల ముందు పార్టీ నుంచి వైదొలిగారు.

రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి అనుకూలంగా క్రాస్ ఓటింగ్ చేసిన అనంతరం ఆయన తండ్రి వాఘేలాతో పాటు ఆరుగురు ఇతర కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పార్టీకి రాజీనామా చేశారు. ఇక కాంగ్రెస్‌ను వీడిన మూడు నెలల్లోనే మహేంద్రసింగ్ వాఘేలా బీజేపీలో చేరారు. ఇక విద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరానని మహేంద్రసింగ్ పేర్కొన్నారు.

తాను బీజేపీలో ఇమడలేకపోయానని చెప్పుకొచ్చారు. తాను బీజేపీలో చేరినా గత ఐదేండ్లలో ఆ పార్టీ కార్యక్రమాలకు దూరంగానే ఉన్నానని అన్నారు. ఇక కాంగ్రెస్ నేతగా పార్టీ ఎదుగుదల కోసం పనిచేస్తానని మహేంద్రసింగ్ వాఘేలా స్పష్టం చేశారు. పార్టీ ఎలాంటి బాధ్యతలు అప్పగించినా చిత్తశుద్ధితో వాటిని నిర్వర్తిస్తానని పేర్కొన్నారు.


అరసం కథా స్రవంతి
10 కథా సంపుటాల ఆవిష్కరణ



1. కనుపర్తి వరలక్ష్మమ్మ కథలు
2. తాళ్లూరు నాగేశ్వరరావు కథలు
3. శశిశ్రీ కథలు
4. శాంతి నారాయణ కథలు
5. పెద్దింటి అశోక్‌కుమార్ కథలు
6. బలివాడ కాంతారావు కథలు
7. సతీష్ చందర్ కథలు
8. కరుణకుమార కథలు
9. వి.ఆర్.రాసాని కథలు
10. సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి కథలు

పది పుస్తకాల సెట్ ధర రూ. 670/-
ఆవిష్కరణ సందర్భంగా సెట్ రూ. 550/- మాత్రమే

తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం మరియు
తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో

కథా స్రవంతి సంపుటాల ఆవిష్కరణ సభ

సభాధ్యక్షులు : డా॥ రాపోలు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి, తెలంగాణ అరసం
ముఖ్య అతిథి & ఆవిష్కర్త : ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, పూర్వ ఉపాధ్యక్షులు, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
గౌరవ అతిథి : శ్రీ జూలూరు గౌరీశంకర్, అధ్యక్షులు, తెలంగాణ సాహిత్య అకాడమీ
విశిష్ట అతిథి : డా॥ ఏనుగు నరసింహారెడ్డి, అదనపు కలెక్టర్, మేడ్చల్ జిల్లా
ఆత్మీయ అతిథులు : డా॥ మామిడి హరికృష్ణ, సంచాలకులు, తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ
పుస్తకాల పరిచయం : శ్రీ కె.పి.అశోక్ కుమార్, ప్రముఖ విమర్శకులు
ప్రత్యేక అతిథులు : శ్రీ సతీష్ చందర్, ప్రముఖ కవి, కథా రచయిత
శ్రీ పెద్దింటి అశోక్ కుమార్, ప్రముఖ కథా రచయిత
ప్రధాన సంపాదకులు : శ్రీ వల్లూరు శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి, ఆం.ప్ర. అరసం
వేదిక : రవీంద్రభారతి (మినీహాలు, మొదటి అంతస్థు), హైదరాబాదు
తేది & సమయం : తేది : 5-11-2022, శనివారం, సా॥ 6 గం॥లకు

అందరూ ఆహ్వానితులే

డా॥ పల్లేరు వీరాస్వామి
కార్యనిర్వాహక కార్యదర్శి, తెలంగాణ అరసం
9441779688


# బండి.. యాదాద్రిని అపవిత్రం చేయొద్దు.. గుట్టలో టీఆర్ఎస్ శ్రేణుల నిరసన

యాదాద్రి, అక్టోబర్ 28:బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ రాకకు వ్యతిరేకంగా యాదగిరిగుట్టలో టీఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తంచేశారు. బండి సంజయ్, రఘునందన్ రావు దిష్టి బొమ్మలకు శవయాత్ర నిర్వహించారు. అనంతరం ప్రధాన కూడలి వద్ద దిష్టిబొమ్మను దగ్ధం చేసి గో బ్యాక్ బండి అంటూ నినాదాలు చేశారు. చేశారు. బండి సంజయ్ యాదాద్రి ఆలయాన్ని అపవిత్రం చేస్తున్నారని ఆగ్రహం వక్యం చేశారు.

స్వాములతో దొంగ పనులు చేయించి ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన బీజేపీ నాయకులు యాదాద్రి దేవస్థానానికి వచ్చి ప్రమాణం చేస్తామనడం సిగ్గు చెటన్నారు. దమ్ముంటే ప్రధానీ నరేంద్ర మోదీ యాదాద్రికి వచ్చి ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తూ అధికారంలోకి రావాలని బీజేపీ చూస్తుందని దుయ్యబట్టారు. మహారాష్ట్ర, కర్ణాటకలో ఎమ్మెల్యేలు కొనుగోలు చేయలేదని యాదాద్రీశుని పాదాల వద్ద ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు.

# రికార్డులు తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్



ఖమ్మం, అక్టోబర్ 28: (నేటినిజం ప్రతినిధి): పోలీస్ సిబ్బంది సమయం వృధా చేసుకోకుండా విధులకు అంతరాయం కలగకుండా రూపొందించిన హెచ్ఆర్ఎంఎస్/హ్యూమన్ రిసోర్సు మేనేజ్మెంట్ సిస్టం సేవలను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ఆదేశించారు.

పోలీస్ స్టేషన్ల తనిఖీలో భాగంగా శుక్రవారం ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సందర్శించిన రికార్డులు తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది తమకు సంబంధించిన అన్ని రకాల సర్వీస్ వివరాలను హెచ్ఆర్ఎంఎస్ లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తున్నారా? లేదా? ఆన్లైన్లో లాగిన్ అవుతున్నారా? లేదా? అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.

పోలీస్ ఉద్యోగ సర్వీసు సంబంధిత పూర్తి సమాచారం పదోన్నతులు, ఇంక్రిమెంట్లు, సెలవులు, పనిష్మెంట్లు, జీతభత్యాలు, బదిలీలు, పోస్టింగ్, రిపోర్టింగ్, ఫిర్యాదులు, శిక్షణలు, పతకాలు, రివార్డులు, అవార్డులు వంటి వివరాలు ఆన్లైన్లో చూసుకునే పరిస్థితి తీసుకురావాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ కేసు రికార్డులు, ఫంక్షనల్ వర్టికల్స్, తదితర అంశాలను సమీక్షించారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ అంజనేయులు పాల్గొన్నారు.

# గోల్డ్ స్మగ్లర్ల ఆగడాలు..బంగారాన్ని పేస్ట్ గా మార్చి చెప్పుల్లో రవాణా..శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో అరెస్ట్

హైదరాబాద్, అక్టోబర్ 28:రోజు రోజుకి స్మగ్లర్స్ ఆగడాలు పెరుగుతూనే ఉన్నాయి..కొత్త కొత్త దారుల్లో వారి రోజువారి కార్యకలాపాలను యథావిధిగా నిర్వర్తిస్తున్నారు. పోలీసులకు పట్టుబడితే మరోమార్గాన్ని కనిపెడుతూ పోలీసులకే సవాల్ విసురుతున్నారు. కాగా అక్రమ బంగారం తరలింపునకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు, కస్టమ్స్ అధికారులు ఎన్ని చర్యలు చేపట్టిన శంషాబాద్ ఎయిర్ పోర్టులో ప్రయాణికుల నుంచి కిలోల కొద్దీ అక్రమ బంగారం పట్టుబడుతుంది. ఇంటి దొంగల సహకారంతో అంతర్జాతీయ ముఠాలు సాధారణ ప్రయాణికులనే కొరియర్లుగా మార్చి వేల కోట్ల విలువైన బంగారాన్ని తరలిస్తున్నారు.

బ్యాక్ జిప్పుల్లో, కరెంటు తీగలుగా, బొమ్మలు, లో దుస్తుల్లో పెట్టి అక్రమ రవాణా చేస్తున్న తీరుకు కస్టమ్స్ అధికారులే నోళ్లు వెళ్లబెట్టేలా చేస్తుంది. తాజాగా ఇలాంటి ఘటనే మరొకటి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో చోటుచేసుకుంది. దుబాయ్ నుండి వస్తున్న ఓ ప్రయాణికుడి వద్ద 11.89 లక్షల విలువచేసే 228 గ్రాముల బంగారాన్ని సీజ్ చేశారు కస్టమ్స్ అధికారులు. బంగారాన్ని పేస్ట్ గా మార్చి ప్లాస్టిక్ కవర్ లో ప్యాకింగ్ చేసి.. చెప్పులలో దాచి తరలించే యత్నం చేశాడు. ప్రయాణికుడి నడవడికలో అనుమానంతో అదుపులోకి తీసుకున్న కస్టమ్స్ అధికారులు కాళ్లకు వేసుకునే చెప్పుల కింది భాగంలో దాచిన బంగారాన్ని కనిపెట్టారు. ప్రయాణికుడిని అరెస్టు చేసి, అక్రమ బంగారం రవాణా కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రతిభ కేంద్రాలుగా స్టడీ సర్కిళ్లు.. పైసా ఖర్చు లేకుండా ఉత్తమ శిక్షణ

హైదరాబాద్, అక్టోబర్ 28:ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకాల మేరకు బీసీ స్టడీ సర్కిళ్లను ఎక్స్లెన్స్ సెంటర్లుగా తీర్చిదిద్దేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఉద్యోగార్థులకు మెరుగైన శిక్షణ ఇచ్చేందుకు పలు మార్పులకు శ్రీకారం చుట్టారు. అందుకు ఆధునిక సాంకేతికత పరిజ్ఞానాన్ని, సోషల్ మీడియాను కూడా వినియోగిస్తుండటం విశేషం. తెలంగాణ ప్రభుత్వం వరుస నోటిఫికేషన్లు జారీ చేస్తున్న నేపథ్యంలో ఉద్యోగార్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు బీసీ సంక్షేమశాఖ సమగ్ర కార్యాచరణ రూపొందించింది. స్టడీ సర్కిళ్లకు సరికొత్త హంగులను కల్పిస్తున్నది. వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పాఠ్యాంశాలను డిజిటల్ పాఠాల ద్వారా బోధించేందుకు శ్రీకారం చుట్టింది. తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ పేరిట తీసుకొచ్చిన యాప్లో నమూనా ప్రశ్నపత్రాలు, ప్రాక్టీస్ పేపర్లు, వీడియో పాఠాలు, స్టడీ మెటీరియల్ను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేస్తున్నది. అభ్యర్థులకు మెంటరింగ్, మోటివేషనల్ కార్యక్రమాలను సైతం నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టింది. సాఫ్ట్స్కిల్స్, వ్యక్తిత్వ వికాస తరగతులను నిర్వహిస్తున్నది. ఉస్మానియా యూనివర్సిటీలోని స్టడీ సర్కిల్లో కంప్యూటర్ ల్యాబ్ను ఇటీవల ప్రారంభించింది. స్టడీ సర్కిళ్లలోని గ్రంథాలయాలను కూడా ఆధునికీకరిస్తున్నది. ఎప్పటికప్పుడు తాజా ఎడిషన్లతో కూడిన పాఠ్య పుస్తకాలను అందుబాటులో ఉంచుతున్నది.

ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 11 బీసీ స్టడీసర్కిళ్లు ఉన్నాయి. ఇటీవల మరో 50 బీసీ స్టడీ సెంటర్లను అధికారులు అందుబాటులోకి తీసుకొచ్చారు. త్వరలోనే గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 పరీక్షలకు సంబంధించిన శిక్షణ ఇచ్చేందుకు సన్నాహాలు చేపట్టారు. ఉద్యోగార్థులకు పోటీ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ను కూడా ఉచితంగా ఇవ్వనున్నారు.

ఆఫ్లైన్తోపాటు ఆన్లైన్ ద్వారా ఉద్యోగార్థుల కోసం బీసీ స్టడీ సర్కిల్ పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, టెలిగ్రామ్, ఫేస్బుక్ తదితర సామాజిక మాధ్యమాల ద్వారా శిక్షణ ఇస్తున్నది. యూట్యూబ్ ద్వారా 20 వేల మందికిపైగా ఆన్లైన్ పాఠాలను పొందుతున్నారు. టెలిగ్రామ్లో ప్రత్యేకంగా స్టడీసర్కిల్ గ్రూప్ను క్రియేట్ చేయగా, రెండు రోజుల్లోనే 6,500 మంది చేరడం విశేషం. ఆయా సోషల్ మీడియా గ్రూప్ల ద్వారా ప్రతిరోజూ 100 ప్రశ్నలను ఉద్యోగార్థులకు అందిస్తున్నది. గ్రూప్స్, ఎస్ఎస్సీ, రైల్వే, బ్యాంకింగ్, యూపీఎస్సీ ఇలా అన్ని పోటీపరీక్షలకు సంబంధించి దాదాపు 300లకు పైగా వీడియోలను అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు తమ సందేహాలను గ్రూప్లో పోస్టు చేసి, నిపుణుల ద్వారా నివృత్తి చేసుకొనే వెసులుబాటు కల్పించింది.

# మంత్రి పువ్వాడ వాహనం తనిఖీ



ఖమ్మం, అక్టోబర్ 28: (నేటినిజం ప్రతినిధి): మునుగోడు ఉపఎన్నికలో భాగంగా ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వాహనాన్ని ఎన్నికల అధికారులు, పోలీసులు, కేంద్ర బలగాలు తనిఖీలు చేశారు.

తనిఖీలకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంపూర్ణంగా సహకరించారు. కారులోని అన్ని బ్యాగులను మంత్రి పువ్వాడ వ్యక్తిగత సిబ్బందితో తనిఖీ చేయించారు.

అనంతరం మంత్రి పువ్వాడకు పోలీసులు ధన్యవాదాలు తెలిపారు.

# మునుగోడులో బీజేపీ మూడో స్థానానికే పరిమితం: మంత్రి గంగుల



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 28: (నేటినిజం ప్రతినిధి): సంస్థాన్ నారాయణపురం: మునుగోడు ఉపఎన్నికల ప్రచారంలో టీఆర్ఎస్ పార్టీ దూసుకుపోతున్నది. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం ఇన్చార్జిగా ఉన్న రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ ఇవాళ ఉదయం నుంచి బిజీ బిజీగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్య కార్యకర్తలతో భేటీ అనంతరం మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు.మునుగోడులో టీఆర్ఎస్ పార్టీపట్ల, సీఎం కేసీఆర్ పాలనపట్ల స్థానిక ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, ఈ ఎన్నికల్లో కచ్చితంగా కారు గుర్తుకే ఓటేసి గెలిపించుకుంటామని వారు ముక్తకంఠంతో చెబుతుండడం ఆనందంగా ఉందని చెప్పారు.

స్థానికంగా అందుబాటులో ఉండని రాజగోపాల్ రెడ్డికి ఒకసారి ఓటేసి మోసపోయామని, మరోసారి ఆ తప్పు చేయబోమని స్థానికులు చెబుతున్నారని మంత్రి తెలిపారు. కూసుకుంట్లను గెలిపిస్తే స్థానికంగా ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు, రాష్ట్రంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉన్న ప్రతి చోటా జరిగిన బ్రహ్మాండమైన అభివృద్ధి మునుగోడులో కూడా జరుగుతుందని చెప్పారు. ప్రజల నుంచి టీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా వస్తున్న స్పందన చూసి తట్టుకోలేక బీజేపీ కొత్త డ్రామాలకు తెరతీసిందన్నారు. బీజేపీ ఎన్ని డ్రామాలు చేసిన మునుగోడులో మూడో స్థానానికే పరిమితమని పేర్కొన్నారు. టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని చెప్పారు.

అంతకు ముందు నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రచార తీరుతెన్నులపై వారికి దిశానిర్దేశం చేశారు. పలు సంఘాల ప్రతినిధులు కలిసి మంత్రికి వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం ఎంపీపీ ఉమా ప్రేమ్ చంద్రారెడ్డి, సర్పంచ్ సిక్క మెట్ల శ్రీహరి, ఫాక్స్ చైర్మన్ జెక్కిడి జంగారెడ్డి, టీఆర్ఎస్, సీపీఐ శ్రేణులు పాల్గొన్నారు.

# తోడు దొంగల దొంగ నాటకం

## -కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 28: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం తెరాస పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలను వంద ల కోట్ల తో ఎరవేసి బీజేపీ సంతలో పశువులను కొన్నట్టు బేరమాడుతున్నార ని అధికార టీఆర్ఎస్ పార్టీ చెప్పుకోవడం సిగ్గుచేటని ఇది ముమ్మాటికీ రాష్ట్ర ప్రజల దృష్టి మరలించడానికి చేస్తున్న పనేనని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామిఅన్నారు . శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ

ప్రభుత్వానికి సరిపడ ఎమ్మెల్యేలు ఉన్న కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన 12 మంది ఎమ్మెల్యేలు కొనుగోలు చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వం వందల కోట్లు ఇచ్చి మంత్రి పదవులు అని ఆశ చూపి కాంగ్రెస్ పార్టీ లేకుండా చేయాలని నీచ రాజకీయం చేసింది టిఆర్ఎస్అని ,మునుగోడు లో 18 వేల కోట్లు కాంట్రాక్ట్ ఇచ్చి కాంగ్రెస్ ఎమ్మెల్యే కొనుగోలు చేసింది బిజెపి ఈ రెండు పార్టీలు రాబోయే రోజుల్లో కుట్రపూరితమైన పార్టీలను తరిమికొట్టాలని ప్రజలను కోరారు . టిఆర్ఎస్ బిజెపి పార్టీలు మే బిజెపి రాష్ట్ర నాయకులు ధర్మం కోసం నీతికి నిజాయితీకిన్యాయం కోసం అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలను 18 వేల కోట్ల కాంట్రాక్ట్ ఇచ్చి కొనుగోలు చేయడం ఇదే నా ధర్మం ఇదేనా న్యాయమని అన్నారు ఎవరు నీతిమంతులు ఎవరు దొంగలు అని ప్రజల ఆలోచిస్తున్నారని అన్నారు అగ్ర నేత పె రాహుల్ గాంధీ జోడయాత్ర ప్రజలను ఐక్యత చేయాలని మత ఘర్షణలు లేకుండా చేయాలని భారతదేశాన్ని ఐక్యతగా ఉంచాలని 3750 కిలోమీటర్ పాదయాత్ర చేపట్టడం జరిగింది ఇది గమనించి మా పార్టీలకు పుట్టగతులు ఉండవని బిజెపి టీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ పార్టీ నాయకులను కొనుగోలు చేయడం చూస్తున్నారు ఎన్ని చేసినా కాంగ్రెస్ పార్టీ 137 ఏళ్ల చరిత్ర ఉన్న పార్టీ పదిమంది నాయకులు పోగానే పార్టీ పోయేది కాదు కాంగ్రెస్ పార్టీ ఒక సముద్రం కాంగ్రెస్ పార్టీని కదిలించే శక్తి ఏ పార్టీకి లేదు. భారతదేశం కోసమే పుట్టిన పార్టీ ఇవాళ బిజెపి ప్రభుత్వం చూస్తుంటే బ్యాంకులు ఎల్ఐసి రైల్వే షెడ్లు అమ్ముకునే పరిస్థితిలో బిజెపి పార్టీ ఉన్నది టిఆర్ఎస్ పార్టీ మిగులు బడ్జెట్ గా సోనియాగాంధీ తెలంగాణ ఇస్తే అప్పుల పాలు చేసిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజల నుండి అత్యధికంగా దోచుకునే విధంగా టిఆర్ఎస్ బిజెపి పార్టీ ఉన్నదని కుట్రపూరితమైన పార్టీలను తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ 54 ఏళ్లు అధికారం ఇచ్చిన ప్రతిపక్షాలకు స్వేచ్ఛ ఇచ్చిన పార్టీ బలహీన వర్గాలను కాపాడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ సమావేశంలో ముడిక చంద్రశేఖర్, వకళ భరణం శ్రీనివాస్ ,చిలక రమేష్, కూరగాయల కొమురయ్య, అరుణ్ తేజ చారి ,లింగంపల్లి కిరణ్, నాగుల రామ గౌడ్, కనికరపు రాకేష్, చిలువేరి శ్రీనివాస్, వస్తాద్ గణేష్, మస్తాన్ వెంకన్న మెండరాజు పల్లం రాజేందర్ గంట్యాల ప్రకాష్ బబ్బులు తదితరులు పాల్గొన్నారు

# దద్దరిల్లిన ఖమ్మంజిల్లా కలెక్టరేట్ ముట్టడి




ఖమ్మం, అక్టోబర్ 28: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరం పెవిలియన్ గ్రౌండ్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్ మధు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఉపకార వేతనాలు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, ఉపకార వేతన నిధులు విడుదల కాక, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు సైతం ఏళ్లుగా నిలిచిపోవడంతో బకాయిలు కుప్పలు తెప్పలుగా పేరుకుపోతున్నాయని విద్యార్థులు, యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ఇటీవలే పెంచిన ఇంజనీరింగ్ ఫీజులను వెంటనే తగ్గించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్, చార్జీలు పెంచాలని, ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న ఉమెన్స్ జూనియర్ కాలేజీలో అదనపు గదులను నిర్మించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వెల్ఫేర్ హాస్టల్లో, గురుకులాలలో ఎ.ఎన్.ఎం లను నియమించాలని, ప్రతి నియోజకవర్గానికి ఒక కాలేజీ హాస్టల్ ను ఏర్పాటు చేయాలని, శిథిల వ్యవస్థలో ఉన్న కాలేజీ బిల్డింగులను నూతన బిల్డింగ్ లను అద్దె భవనాలు నడుస్తున్న గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చెయ్యాలని, అనేక సమస్యలతో ఎస్.ఎఫ్.ఐ గా కలెక్టరేట్ ని ముట్టడించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పర్వీన్,

జిల్లా ఉపాధ్యక్షుడు ప్రేమ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి పోనుకుల సుధాకర్, జిల్లా కమిటీ సభ్యుడు సాయి, వెంకటేష్, ఖమ్మం నగర కన్వీనర్ తరుణ్, జిల్లా గర్ల్స్ నాయకులు శ్రావణి, నవ్య ఎస్.ఎఫ్.ఐ నాయకులు శ్రీనివాస్, సాయి, రవి, గణేష్, నితిన్, రవిచంద్ర, సుధీర్, సమీరా, జ్యోతి, నిహారిక, రాజేశ్వరి, గీతాంజలి, స్వాతి, అనూష, తదితరులు పాల్గొన్నారు.



# జీరో పొల్యూషన్ దిశగా గ్రేటర్ ఆర్టీసీ

హైదరాబాద్, అక్టోబర్ 28:కొంత కాలంగా సిటీ బస్సుల కొరతతో సతమతమవుతున్న గ్రేటర్ ఆర్టీసీ కొత్త బస్సులను సమకూర్చుకునేందుకు సమాయత్తమౌతోంది. అయితే సాధారణ బస్సులను కాకుండా విద్యుత్ బస్సులను అందుబాటులోకి తీసుకు రావడానికి నిర్ణయించింది. 2023-24 ఏడాది కల్లా విడతల వారీగా 2 వేల వరకు బస్సులను సమకూర్చుకునేందుకు నిర్ణయించింది. ఇందులో బాగంగా మొదటి విడతలో 360 బస్సులను అద్దె ప్రాతిపదికన తీసుకు వచ్చేందుకు ఇప్పటికే టెంటర్లను పిలిచింది. ఇందులో 300 నాన్ ఏసీ, 10 డబుల్ డెక్కర్తో పాటు 50 ఏసీ బస్సులు ఉన్నాయి. 2023 మార్చి వరకు ఇవి అందుబాటులోకి రానున్నాయి. కుదుపులు లేక పోవడం, శబ్దం రాకపోవడంతో వీటిలో ప్రయాణించేందుకు ప్రయాణికులు ఎక్కువ ఆసక్తి చూపిస్తారని ఆర్టీసీ భావిస్తోంది. వీటిని అద్దె ప్రాతిపదికన తీసుకుంటున్నందున నిర్వహణ, డ్రైవర్ ఖర్చుల భారం కూడా ఆర్టీసీ పడే అవకాశం లేదు. భవిష్యత్లో హైదరాబాద్ నగరంలో పూర్తి స్థాయిలో విద్యుత్ బస్సులను అందుబాటులోకి తెచ్చే అవకాశం ఉందని ఆర్టీసీ వర్గాలు తెలిపాయి.

అదనపు సదుపాయాలు..

సాధారణ బస్సులతో పోల్చితే ఎలక్ట్రిక్ బస్సుల్లో ప్రయాణికులకు సదుపాయాలు అదనంగా ఉంటాయి. మొబైల్ చార్జింగ్ పాయింట్లతో పాటు సీనియర్ సిటిజన్లకు సులభంగా ఎక్కేందుకు మెట్లు ఉంటాయి. బస్సులో కూర్చుంటే సాధారణ బస్సులా కుదుపులు తక్కువగా ఉండే అవకాశం ఉంది. నగరం రోడ్లకు ఇలాంటి బస్సులే నయమనే భావనతో విద్యుత్ బస్సుల వైపు మొగ్గు చూపింది. విద్యుత్ బస్సులకు సగటున 50 నుంచి 60 శాతం ఆక్యూపెన్సీ ఉంటుందని తెలుస్తోంది.

డీజిల్ ధరలు భారీగా పెరగడంతో పాటు బల్క్ డీజిల్ రేట్లను పెంచడంతో ఆర్టీసీపై అదనపు భారం పడింది. డీజిల్ ఖర్చులు తగ్గించడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలంటే ఎలక్ట్రిక్ బస్సులు పెంచుకోవడం ఒక్కటే మార్గమని భావిస్తున్నారు.

## ఇంటర్ స్టేట్ రూట్లలో ఏసీ బస్సులు..

గ్రేటర్ ఆర్టీసీ సకూర్చుకునే 50 విద్యుత్ బస్సులను ఇంటర్ స్టేట్ రూట్లలో తిప్పాలని నిర్ణయించినట్టు సమాచారం. కుదుపులు లేక పోవడం, శబ్దం రాకపోవడంతో వీటిలో రాత్రి పూట ప్రయాణించేందుకు ప్రయాణికులు ఎక్కువ ఆసక్తి చూపిస్తారని ఆర్టీసీ భావిస్తోంది.

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలతో వీటిని అనుసంధానించనున్నారు. హైదరాబాద్ నుంచి విజయవాడ, గుంటూర్తో పాటు తెలంగాణలోని వరంగల్, కరీంనగర్ తదితర పట్టణాలకు వీటి సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు. వీటి ఫలితాల ఆధారంగా భవిష్యత్లో మరిన్ని ఇంటర్ స్టేట్ సేవలు తీసుకురానున్నారు.

# కేసీఆర్ సభను విజయవంతం చేయాలని పిలుపు



ఖమ్మం, అక్టోబర్ 28: (నేటినిజం ప్రతినిధి): ఎవరెన్ని కుయుక్తులు పన్నినా మునుగోడు ఉప ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానే అని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం మునుగోడు మండలం కొరటికల్ గ్రామంలో తెరాస పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో మంత్రి సమావేశమయ్యారు.

ఈనెల 30న జరగనున్న సీఎం కేసీఆర్ మునుగోడు బహిరంగ సభను విజయవంతం చేయాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మునుగోడులో ప్రజల్లోకి వెళ్లి వివరించాలని సూచించారు. ఎన్నికల్లో విజయం సాధించడానికి అనురించాల్సిన వ్యూహాలపై వారితో మంత్రి చర్చించారు.

ఎక్కడా లేని విధంగా దేశమంతా తమకూ కావాలనే విధంగా సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు గడప గడపకూ అందుతున్నాయన్నారు. ఈ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. విపక్షాల కుట్రలు, అసత్య ప్రచారాలను బలంగా తిప్పికొట్టాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చెప్పారు.

# ఎన్ ఎం ఐ ఎం ఎస్ హైదరాబాద్ డైరెక్టర్గా డాక్టర్ సిద్ధార్థ్ ఘోష్ నియామకం



హైదరాబాద్: ఎన్ ఎం ఐ ఎం ఎస్ హైదరాబాద్ డైరెక్టర్గా డాక్టర్ సిద్ధార్థ్ ఘోష్ నియమితులయ్యారు. తన 22 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో డాక్టర్ సిద్ధార్థ ఘోష్ హైదరాబాద్లోని ప్రముఖ సంస్థలకు చెందిన అనేక విభాగాలకు నేతృత్వం వహించారు. సంస్థ నిర్మాణం, మానవ వనరుల నిర్మాణం, నాయకత్వం, ఒడఅ, మెంటారింగ్, విద్యా పరిశోధన, కృత్రిమ మేధస్సు, మెషీన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్పై ఆయనకు మక్కువ ఎక్కువ. వివిధ సంస్థలకు చెందిన అనేక మంది ప్రొఫెసర్లు, డీన్లకు మార్గనిర్దేశం చేసిన దార్శనికుడు డాక్టర్ సిద్ధార్థ. అనేక మంది విద్యార్థుల కెరీర్ తీర్చిదిద్ది వారు ఆయా రంగాల్లో నిష్ణాతులుగా నిలిచేలా తీర్చిదిద్దారు.

ఈ నియామకం సందర్భంగా ఎన్ ఎం ఐ ఎం ఎస్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రమేశ్ భట్ మాట్లాడుతూ, "ఎన్నో అవార్డులు గెలుచుకొని అంతర్జాతీయ విద్యావేత్తగా గుర్తింపు పొందిన డాక్టర్ సిద్ధార్థ ఘోష్కు మేము స్వాగతం పలుకుతున్నాం. అంతర్జాతీయంగా అద్భుత ప్రతిభను సృష్టించే సంస్థగా రూపాంతరం చెంది ఒక కొలమానంగా నిలిచేందుకు ఉత్తమ ఫ్యాకల్టీ, నాయకత్వం ఉండాలని ఎన్ ఎం ఐ ఎం ఎస్ లో మేము విశ్వసిస్తాం. ఆర్డడీ, ఎఐ, కంప్యూటర్ సైన్స్కు సంబంధించిన రంగాల్లో 2 దశాబ్దాలకు పైగా అనుభవం కలిగిన డాక్టర్ సిద్ధార్థ ఎన్ ఎం ఐ ఎం ఎస్ హైదరాబాద్ బోర్డులో డైరెక్టరుగా రావడం మాకు చాలా సంతోషంగా ఉంది. చదువులకు సంబంధించిన అనేక అంశాల్లో ఆయన ప్రతిభ, సృజనాత్మకతలో క్యాంపస్ను మరో ఉన్నత స్థానానికి తీసుకెళ్లేందుకు సాయపడుతుంది" అన్నారు.

ఎన్ ఎం ఐ ఎం ఎస్ హైదరాబాద్ క్యాంపస్ డైరెక్టర్ డా.సిద్ధార్థ ఘోష్, మాట్లాడుతూ, "ఇటువంటి గౌరవనీయ సంస్థకు డైరెక్టర్ కావడం నాకు ఎంతో ఉత్సాహంగా ఉంది. ఉత్తమ డీమ్డ్-టూ-బి-యూనివర్సిటీ, బహుళ అంశాల స్పెషలైజేషన్స్తో కూడిన బెస్ట్ ః-స్కూల్గా మారే క్రమంలో దాన్ని సాధించేందుకు మేనేజ్మెంట్ సహకారాన్ని నేను ఆశిస్తున్నాను. తన విద్యార్థులను గొప్ప రాయబారులుగా నిలిపి అంతర్జాతీయ వేదికపై సమున్నత సంస్థగా ఎన్ ఎం ఐ ఎం ఎస్ నిలబడుతుందని నేను నమ్ముతున్నాను" అన్నారు.

అరవై రెండు జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా పత్రాల ప్రచురణతో పాటు రెండు పుస్తకాలకు సహ రచన చేసి ఎన్నో ప్రశంసలు అందుకున్నారు డాక్టర్ సిద్ధార్థ.

# జింగ్ అత్యంత జనాదరణ పొందిన షో ప్యార్ తునే క్యా కియా యొక్క కొత్త సీజన్ను ప్రారంభం




హైదరాబాద్, అక్టోబర్ 28: జింగ్ - భారతదేశంలోని ప్రముఖ యూత్ ఎంటర్టైన్మెంట్ ఛానెల్ ఆకర్షణీయమైన ప్రదర్శనలతో తన ప్రేక్షకులను ఆకట్టుకోవడం కొనసాగిస్తోంది. ఈ పండుగ సీజన్లో ప్రత్యేకతను కలిగి ఉంది. , ఇది ప్రారంభం నుండి అభిమానుల అభిమానాన్ని పొందింది. ప్రేమకు సంబంధించిన చమత్కారమైన అంశాలతో యువ హృదయ విషయాలను ప్రతిబింబించే కథల యొక్క బలమైన వారసత్వం ద్వారా మద్దతు ఇవ్వబడింది. 13వ సీజన్ మనోహరమైన. భావోద్వేగంతో నిండిన ప్రేమకథలతో నిండిపోయింది మరియు అక్టోబర్ 22న ప్రతి శనివారం సాయంత్రం 7 గంటలకు ప్రారంభమవుతుంది. జింగ్ అత్యంత ఇష్టపడే షో 'ప్యార్ తునే క్యా కియా' సీజన్ 13తో తిరిగి వస్తుందిది ఈ కొత్త సీజన్ హర్ లవ్ హై ఖాస్ దిగా అన్ని రూపాల్లో ప్రేమను జరుపుకుంటుంది. ఆర్యా రాయ్ చౌదరి, చీఫ్ ఛానల్ ఆఫీసర్ ? జింగ్ టీవీ ఇలా అన్నారు, "అప్నీ వైబ్, అప్నీ ట్రైబ్ అనేది మా ఎప్పటికీ పెరుగుతున్న అభిమానులను అందించడానికి మా తీవ్రమైన ప్రయత్నం, వారు తమది అని పిలుచుకోవచ్చు. ఖఐఐ బలమైన అభిమానుల ఫాలోయింగ్ను కలిగి ఉంది మరియు వీక్షకులు సీజన్ తర్వాత మేము వారికి అందించే ప్రేమ కథల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్యార్ ట్యూన్ క్యా కియా సీజన్ 13తో, మన వీక్షకులకు అద్దంలా పనిచేసే ఒక ప్రదర్శనను ప్రదర్శించాలనే ఆలోచన ఉంది, తద్వారా వారు తమ హృదయానికి సంబంధించిన విషయాలతో వ్యవహరించే కథలతో సంబంధం కలిగి ఉంటారు. ఈ ప్రదర్శనతో, ఈ నిజంగా ప్రత్యేకమైన 9 సంవత్సరాల కాలంలో ప్రేమ ఆలోచన ఎలా పునరుద్ధరింపబడింది మరియు మార్చబడింది అనే పరిణామాన్ని మేము చూశాము. ప్రతి సీజన్ దీనికి ప్రతిబింబం. ఈ సీజన్తో పాటు, మేము ఈ రోజు యువతకు చాలా దగ్గరగా ఉన్న థీమ్లతో చాలా రిఫ్రెష్ కథనాలను అందించాము మరియు వీక్షకులు ఈ ప్రయత్నాన్ని గతంలో కంటే ఎక్కువగా ఇష్టపడతారని మేము ఆశిస్తున్నాము. భారతదేశానికి ఇష్టమైన యూత్ ఎంటర్టైన్మెంట్ ఛానెల్ అయిన జింగ్ను ట్యూన్ చేయండి మరియు 22 అక్టోబర్ 2022 నుండి ప్రతి శనివారం రాత్రి 7 గంటలకు ప్యార్ ట్యూన్ క్యా కియా సీజన్ 13 యొక్క సరికొత్త ఎపిసోడ్లను చూడండి!

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.